

### ప్రసన్న వెంకటేశ్వరునికి
## ఊంజల్‌సేవ, గ్రామోత్సవం

వడమాలపేట, మార్చి 21 ప్రభాతవార్త:
అప్పలాయగుంటలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారికి శనివారం ఊంజల్‌సేవ, గ్రామోత్సవం వైభవంగా జరిగింది. వేకువ జామున సుప్రభాతసేవలో స్వామివారిని మేల్కొలిపి అర్చకులు నిత్యకైంకర్యాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం ఉభయదేవేరులతో పాటు స్వామివారి ఉత్సవ మూర్తులను ఊయాలలోకొలువుదీర్చగా గంటపాటు సిద్విలాసంగా ఊయలలుగుతూ స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం తిరుచ్చి వాహనాన్ని అధిరోహించిన స్వామివారు మాడవీధుల్లో విహరించారు. భక్తులు దూపధీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అధికారి వేణుగోపాల్, ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.


# తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త


### ఘనంగా ముస్లింల
## ఈద్ ఉల్ ఫితర్ నమాజ్



ఈద్గాలో ముస్లింల రంజాన్ ప్రార్ధనలు

చిత్తూరు, మార్చి 21 ప్రభాతవార్త:
ముస్లింల పవిత్ర రంజాన్ పురస్కరించుకుని శుక్రవారం జిల్లాలోని ముస్లిం సోదరులందరు ఈద్ ఉల్ ఫితర్ నమాజ్‌ను భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. రంజాన్ పండుగ పురస్కరించుకుని నమాజ్‌ను ఈద్గాలో చేయాల్సి వుండటంతో ఉదయం 8 గంటల నుండి ముస్లింలు మసీదు నుండి ఈద్గాలకు సామూహిక ప్రార్థనలు చేసుకుంటూ బయలుదేరారు. 30 రోజుల పాటు కఠిన ఉపవాసాలు చేసిన ముస్లింలు రంజాన్ పండుగ రోజు మసీదుల నుండి ఈద్గాల వరకు అల్లాహు అక్బర్...అల్లాహు అక్బర్ అంటూ అల్లా పేరును స్మరిస్తూ ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించే స్థలాలకు చేరుకున్నారు. ఈద్గాల్లో రంజాన్ పురస్కరించుకుని హాజరత్‌లు ప్రత్యేకంగా రెండు రకాత్‌ల ఈద్ ఉల్ ఫితర్ నమాజు చేయించారు. అనంతరం అల్లా పేరిట ఉపన్యాసం చేశారు. అల్లాహ్ ఆయన ప్రవక్త మహ్మద్ చూపిన సన్మార్గంలో నడిచి అల్లాహ్‌ను ప్రసన్నం చేసుకోవాలని కోరారు. నమాజు పూర్తయిన అనంతరం ముస్లింలు ఒకరికొకరు కలుసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అక్కడి నుండి ఇళ్ళకు చేరుకున్న ముస్లింలు పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు.

## భక్తి శ్రద్దలతో రంజాన్ ప్రార్థనలు



అయ్యలనాడుచెరువులో ఈదుల్ ఫితర్ ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి, మార్చి 21 ప్రభాతవార్త
శ్రీకాళహస్తిలోని ఆర్‌టిసి బస్టాండు పక్కన గల అయ్యలనాడు చెరువు ఈద్‌గాహ్‌లో శనివారం రంజాన్ సందర్భంగా ఈదుల్ ఫితర్ ప్రార్థనలను భక్తి శ్రద్దలతో ఆచరించారు. గోపాలకృష్ణారెడ్డి మంత్రిగా ఉన్నపుడు శ్రీకాళహస్తి ప్రజలు ఈద్‌గాహ్ ప్రార్థనలు చేసుకోవటానికి స్థలం చాలక ఇబ్బంది పడుతుండటం గమనించి రెండు ఈద్‌గాహలను మంజూరు చేసారు. అయితే ప్రభుత్వంలో ఇబ్బంది లేకుండా ఈదుల గుంటలో ఈద్‌గాహ్‌ను తొట్టంబేడు మండలానికి అయ్యల నాడు చెరువులోని ఈద్‌గాహ్‌ను శ్రీకాళహస్తికి సంబంధించినదిగా ప్రకటించారు. ఈ ఈద్‌గాహ్‌ను మక్కా మస్‌జిద్ పర్యవేక్షణలో రంజాన్, బక్రీద్ ప్రార్థనలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఇక్కడ ఏర్పాట్లను మస్‌జిద్ నిర్వాహాకులు ముతవల్లి ఇలియాస్ సాహెబ్ వారి సహచరులు పర్యవేక్షించారు. పేష్‌ఇమాం హాఫీజే ఖుర్ ఆన్ జసిముద్దీన్ రంజాన్ ప్రాధాన్యతను వివరించారు. అల్లాహ్ ఆదేశాలను అమలు చేయటంలో మనం సొంత నిర్ణయాలను తీసుకుంటున్నామని వివరించారు. అల్లాహ్‌కు ఇష్టమైన రీతిలో కాకుండా సమాజాన్ని సంతృప్తి పరచు విధానాలతో అస్తవ్యస్తం చేస్తున్నారని ఈ విధానం మారాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఐదుపూజల నమాజులు అలవాటు చేసుకోవాలన్నా రు. ఒక్క రంజాన్‌లోనే కాదు ఏడాదిలోని 365 రోజులు అల్లాహ్ ప్రార్థనల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

# శ్రీవారి చెంత సిఎం చంద్రబాబు కుటుంబం





తిరుమల, మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి:
కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా తిరుమలలో భక్తిశ్రద్ధలతో శ్రీవారిని మొక్కుకున్నారు. సిఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, మంత్రి నారా లోకేష్, మనవడు దేవాన్ష్ ఉన్నారు. దర్శనానంతరం టిటిడి వేద పండితులు సిఎంకుటుంబానికి వేదాశీర్వచనమిచ్చారు. టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. దేవాన్ష్ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు 12 సార్లు విరాళమిచ్చారు. ముఖ్యమంత్రి హోదాలో మహా ద్వారా ప్రవేశం ద్వారా నేరుగా ఆలయంలోకి వెళ్లే వెసులుబాటు ఉన్నప్పటికీ సామాన్య భక్తుని మాదిరిగానే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారానే దర్శనం చేసుకున్నారు. సామాన్య భక్తుని మాదిరిగానే శ్రీవారిపట్ల తనకున్న భక్తిని చాటుకున్నారు.

**అన్న ప్రసాదం అందిస్తూ...**
**భక్తుల సౌకర్యాలపై ఆరా తీస్తూ.....**

శ్రీవారి దర్శనం అనంతరం ఆలయం నుంచి కాలినడకన తరిగొండ వెంగమాంబ అన్నదాన కాంప్లెక్స్ కు వెళ్లిన సీఎం కుటుంబం, అక్కడ



భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా భక్తులతో ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తిరుమల మాడ వీధుల్లో ముఖ్యమంత్రి నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో భక్తులు ఆయన్ను చూసి ఉత్సాహంగా పలకరించారు. సెక్యూరిటీ ప్రోటోకాల్స్ పక్కన పెట్టి మరీ భక్తుల వద్దకు వెళ్లిన సీఎం, వారితో కరచాలనం చేస్తూ ఫోటోలు దిగారు. ఓ భక్తురాలు తన వద్దనున్న కరుంగళి మాలను సీఎంకు బహుకరించారు. దానిని ముఖ్యమంత్రి అప్యాయంగా స్వీకరించారు. లడ్డూ ప్రసాదం నాణ్యతపై భక్తుల అభిప్రాయాలను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. లడ్డూ ప్రసాదం చాలా బాగుందని భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. దర్శనం మరింత వేగంగా జరిగేలా చూడాలని భక్తులు కోరగా, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. భక్తుల సౌకర్యార్థం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ఇప్పటికే ఏర్పాటు చేశామని, త్వరలోనే ఏఐ టెక్నాలజీ ద్వారా శ్రీవారి దర్శనం మరింత సులభతరం, త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోజిల్లా మంత్రి అనగాని సత్యప్రసాద్ , చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని , టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న, తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ , టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, తిరుపతి ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఒ కె. వి మురళీ కృష్ణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విజిలెన్స్, ఐటి విభాగం అధికారులు పాల్గొన్నారు.

## మెటర్నిటీ ఆస్పత్రిలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ప్రారంభం
### ప్రారంభించిన మంత్రి సత్యకుమార్



తిరుపతి హెల్త్, మార్చి 21, ప్రభాతవార్త
ప్రస్తుత ఆధునిక కాలంలో సైన్స్ ఎంతో అభివృద్ధి చెంది మనిషిని క్లోనింగ్ చేసే స్థాయికి వెళ్లినా, ప్రాణాలను నిలిపే రక్తానికి మాత్రం ఇప్పటి వరకు ఎవరూ ప్రత్యామ్నాయాన్ని కనుగొనలేకపోయారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం తిరుపతిలోని ప్రభుత్వ మెటర్నిటీ ఆస్పత్రిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన బ్లడ్ బ్యాంక్‌ను స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒక యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను నిలబెడుతుందని, రక్తదానం యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. దేశంలో ఏటా కోటి 46 లక్షల యూనిట్ల రక్తం అవసరం కాగా, కేవలం కోటి 20 లక్షల యూనిట్లు మాత్రమే లభ్యమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5 లక్షల 32 వేల యూనిట్ల అవసరం ఉండగా, గత ఏడాది ప్రభుత్వం 7 లక్షల యూనిట్ల రక్తాన్ని సేకరించగలిగిందని వెల్లడించారు. ప్రతిరోజూ ప్రమాదాల వల్ల దేశవ్యాప్తంగా దాదాపు 42 వేల మందికి రక్తం అవసరమవుతోందని, అలాగే తలసేమియా, హేమోఫిలియా వంటి వ్యాధిగ్రస్తులకు రక్తమార్పిడి తప్పనిసరి అని మంత్రి వివరించారు. రాష్ట్రంలో అవసరమైన రక్తంలో 20 శాతం కేవలం రెడ్ క్రాస్ సంస్థే అందిస్తూ ప్రభుత్వానికి అండగా నిలుస్తోందని కొనియాడారు. 18 నుండి 60 ఏళ్ల వయస్సు గల అర్హులైన యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అదే సమయంలో సమాజంలో 33 శాతం బాలికలు, ముఖ్యంగా 50 శాతం గిరిజన బాలికలు రక్తహీనతతో బాధపడుతుండటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రక్తదానంపై నిరంతరం అవగాహన కల్పిస్తోందని, దీనివల్ల రాష్ట్రంలో అవసరానికి మించి రక్తం సేకరించగలుగుతున్నామని చెప్పారు. అనంతరం రాజకీయ అంశాలపై స్పందిస్తూ, ముఖ్యమంత్రి మరియు డిప్యూటీ సీఎంలపై మాజీ మంత్రి రోజా చేసిన వ్యాఖ్యలను మంత్రి తీవ్రంగా ఖండించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో వ్యవహరించారని, ఇప్పుడు ఓటమి ఫ్రస్ట్రేషన్‌లో అసభ్యకరంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దారుణమైన ఓటమి తర్వాత కూడా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆ పార్టీ నాయకులు నడుచుకోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, డాక్టర్ దగ్గుబాటి శ్రీహరి రావు, డాక్టర్ మేయర్ శిరీష, డాక్టర్ ప్రతీత్, డాక్టర్ సుబ్బారావు, వైద్య అధికారులు పాల్గొన్నారు.

### 30న ముఖ్యమంత్రి
## నాయుడుపేట రాక



నాయుడుపేట, మార్చి 21, ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 30న నాయుడుపేట పర్యటన ఉంటుందని ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ స్థానిక అధికారులతో కలిసి సీఎం పర్యటించే ప్రాంతాలను శనివారం పరిశీలించారు. 30న సీఎం బిరదవాడ గ్రామ సమీపంలోని టిడ్కో గృహ సముదాయల ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడ్కో గృహ సముదాయాల వద్ద జరుగుతున్న పనులు తదితర వాటిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, ఆర్డీఓ దేవేంద్రరెడ్డి, డీఎస్పీ చెంచుబాబు, తహశీల్దార్ రాజేంద్ర, కమిషనర్ ఫజులుల్లా, విద్యుత్ శాఖ, హౌసింగ్, టిడ్కో, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డిఎంహెచ్ఓ బదిలీపై వీడని సస్పెన్స్

**- బదిలీ ఉత్తర్వులు కథ కంచికి చేరినట్లేనా!**
**- నెల రోజులు అవుతున్నా ఎక్కడి వారు అక్కడే విధులు**




చిత్తూరు, మార్చి 21 ప్రభాతవార్త:
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బదిలీ ఉత్తర్వులపై సస్పెన్స్ వీడటం లేదు. ప్రభుత్వం ఇక్కడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సుధారాణిని బదిలీ చేసి ఆమె స్థానంలో కర్నూలు జిల్లాలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నాగ శశిభూషణ్‌ను డిఎంహెచ్ఓగా బదిలీ చేస్తూ నెల రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీ ఉత్తర్వులు జారీ అయిన అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి ఇక్కడి నుండి విధుల నుండి తప్పుకుంటారని వైద్యశాఖ అధికారులు అత్యధికులు భావించారు. అలాగే కొత్త డిఎంహెచ్ఓగా డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి బాధ్యతలు స్వీకరిస్తారని వైద్యశాఖ సిబ్బంది అనుకున్నారు. అయితే ప్రభుత్వం జారీ చేసిన బదిలీ ఉత్తర్వుల్లో కొంత తిరకాసు నెలకొనడంతో కొది కాలం పాటు ఈ బదిలీ ఉత్తర్వులు అమలులోకి వచ్చే అవకాశం వుండదని అప్పట్లోనే వైద్యశాఖ అధికారులు పేర్కొంటూ వచ్చారు. ఈ తిరకాసు ఏమంటే డిఎంహెచ్ఓగా బాధ్యతలు చేపట్టే నాటికి సివిల్ సర్జన్ పదోన్నతి పొంది వుండాలి. కర్నూలులో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి డిప్యూటీ సివిల్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తుండటంతో ఆయనకు సివిల్ సర్జన్‌గా పదోన్నతి కల్పించిన అనంతరం ఆయన ప్రభుత్వ బదిలీ ఉత్తర్వుల మేరకు చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించాల్సి వుంటుందని భావించారు. అయితే ప్రభుత్వం డిప్యూటీ సివిల్ సర్జన్లకు పదోన్నతులు కల్పిస్తే కర్నూలులో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిగా వున్న డాక్టర్ నాగ శశిభూషణ్‌తో పాటు చిత్తూరు జిల్లాలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ హనుమంతరావుతో పాటు మరో ఇద్దరికి సివిల్ సర్జన్లుగా పదోన్నతి లభించనుంది. ఈ మేరకు ప్రభుత్వం మళ్ళీ కొత్తగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా ఎవరు విధులు నిర్వహించాలనే విషయంపై మరోసారి ఉత్తర్వులు జారీ చేస్తుందని భావించారు. మరోవైపు ప్రస్తుతం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సుధారాణి సైతం ప్రస్తుతం డిఎంహెచ్ఓ కుర్చీ విడచి వెళ్ళడానికి సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. డిఎంహెచ్ఓగా పదోన్నతి లభించి ఇక్కడికి పోస్టింగ్ తెప్పించుకుని విధుల్లో చేరడానికి కొంతమంది సిద్ధమవుతున్నప్పటికీ ప్రస్తుత డిఎంహెచ్ఓ మాత్రం ఇక్కడి నుండి తనను ఎవ్వరు కదిలించడానికి ఆస్కారం లేదని తాను ఇక్కడే మరో రెండేళ్ళ పాటు కొనసాగుతానని భీష్మించుకుని వున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రభుత్వం జారీ చేసిన డిఎంహెచ్ఓ బదిలీ ఉత్తర్వుల పరిస్థితి మాటేమిటి! ఒకవేళ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా మళ్ళీ డాక్టర్ సుధారాణిని కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయిస్తే ఇది వరకు ఆమెను బదిలీ చేసిన ఉత్తర్వులు వెనక్కి తీసుకుని మళ్ళీ కొత్తగా ఆమెను ఇక్కడే కొనసాగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయాల్సి వుంటుంది. అలా కాకుండా ప్రభుత్వం బదిలీ చేసిన అనంతరం ఆమె ఇక్కడే విధులు నిర్వర్తిస్తుండటంతో ప్రభుత్వం జారీ చేసిన బదిలీ ఉత్తర్వుల కథ కంచికి చేరినట్లేనా! అని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది చర్చించుకుంటున్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో
## కిడ్నీ డయాసిస్ కేంద్రం త్వరలో ప్రారంభం
**- ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ**



డాక్టర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణ

వెంకటగిరి, మార్చి 21, ప్రభాతవార్త
ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ డయాసిస్ కేంద్రాన్ని త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. ఎమ్మెల్యే అధ్యక్షతన వెంకటగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రికి కిడ్నీ డయాలసిస్ కేంద్రం మంజూరు అయిందని తెలిపారు. త్వరలో డయాలసిస్ కేంద్రం ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. ఆస్పత్రి అభివృద్ధి పనులకు 3 లక్షల రూపాయలు మందులు అయిందని అత్యవసరమైన పనులు చేస్తామని తెలిపారు. పనులన్నీ పారదర్శకంగా జరుగుతాయని చెప్పారు. ఏ వస్తువులు కొన్న అందరికీ తెలిసే విధంగా చేస్తామని తెలిపారు. ఆసుపత్రిలో పేదలకు ఉత్తమ సేవలు అందించాలని డాక్టర్లను ఎమ్మెల్యే ఆదేశించారు. రోగులపట్ల మర్యాదపూర్వ ఆహ్వానించాలని సూచించారు. ఆస్పత్రి పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి, ఏ ఎం సి చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, పట్టణ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే టిసి రాజన్‌కు తుది వీడ్కోలు

ఎమ్మెల్యే అమరనాథరెడ్డి నివాళి

పలమనేరు, మార్చి 21, ప్రభాతవార్త:




ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, శతాధిక వృద్ధుడు, మాజీ ఎమ్మెల్యే టిసి రాజన్ (107) భౌతికకాయంపై శనివారం పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిసిరాజన్ స్వాతంత్ర్య సమరయోధుడుగా, ఎమ్మెల్యేగా చేసిన సేవలను కొనియాడారు. మున్సిపాల్టీ స్పెషల్ ఆఫీసర్, భవాని, కమీషనర్ ఎంవి రమణారెడ్డి, సూపర్‌బజార్ అధ్యక్షుడు ఆర్‌వి బాలాజీ పలువురు ప్రముఖులు, అభిమానులు, సలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు నివాళులర్పించారు. ముస్లిం సోదరులు జాతీయ జెండాను భౌతిక కాయంపై కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పలమనేరులోని హిందూ శ్మశాన వాటికలో దహన క్రియలు నిర్వహించారు. మదనపల్లె రోడ్డులోని రిలయన్ ఆవరణలో ఆయన ఇంటి నుండి బజారువీధి, రంగాపురం మీదుగా భౌతిక కాయం ఊరేగింపుగా శ్వశాన వాటిక చేరుకుంది. దారిపొడవునా టిసి రాజన్ అమర్‌రహే అంటూ అభిమానులు నినాదాలు చేశారు. ఆయన కుమారుడు మేఘనాథం చితికి నిప్పంటించి తలకొరివితో తండ్రి రుణం తీర్చుకున్నాడు.

## మైనార్టీలకు అండగా నిలిచేది సిఎం చంద్రబాబే

– ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, మార్చి 21 ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్న ముస్లిం మైనార్టీలకు అండగా నిలిచేది సిఎం చంద్రబాబునాయుడేనని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. రమజాన్ పండగ సందర్భంగా కుప్పం పట్టణంలోని లక్ష్మీపురం, కొత్తపేట, మోడల్ కాలనీ ఈద్గాల వద్ద ముస్లిం సోదరులకు సిఎం చంద్రబాబునాయుడు, సిఎం సతీమణి నారా భువనమ్మ తరపున రమజాన్ పండగ శుభాకాంక్షలను ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఆచరించి ముస్లిం సోదరులు నియమనిష్టలతో రమజాన్ మాసాన్ని పూర్తి చేయడం దైవం పట్ల ఉన్న విశ్వాసానికి ప్రతీక అన్నారు. ముస్లింల సంక్షేమం సిఎం చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. అర్హులైన ముస్లింలకు పక్కా ఇళ్లు, పెన్షన్లు, రేషన్‌కార్డులు, కార్పొరేషన్ రుణాలు, తల్లికివందనం, అన్నదాత సుఖీభవ తదితర పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ముస్లింలు రమజాన్ ప ండగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, షాదీఖానా ఛైర్మన్ సర్దార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్,క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, రెస్కో డైరెక్టర్లు అమీర్, ఆర్ముగం, కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, మాజీ ఛైర్మన్ అన్సర్, మున్సిపల్ మైనార్టీ అధ్యక్షుడు ఉమేర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిపినేతకు పార్టీ జెండాతో ఘన నివాళులు

శాంతిపురం, మార్చి 21 ప్రభాతవార్త



మండలంలోని గుండిశెట్టిపల్లికి చెందిన ఐటిడిపి నేత రవికుమార్ మృతి చెందడంతో శనివారం ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. గుండిశెట్టిపల్లి గ్రామం చేరుకుని రవి మృతదేహానికి పార్టీ జెండాను కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. చిన్నవయసులోనే రవి అకాల మృత్యువాత పడడ ం చాలా బాధాకరమన్నారు. పార్టీ అభివృద్ధి కోసం రవి విశేష కృషి చేశాడన్నారు. రవి ఆత్మకు శాంతి కలగాలని వారు ప్రార్థించారు. కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## నారా భువనమ్మ పర్యటన జయప్రదం చేయాలి

కుప్పం, మార్చి 21 ప్రభాతవార్త




ఈనెల 24-26 తేదీల్లో కుప్పంలో పర్యటించనున్న సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనమ్మ పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, జిల్లా అధికార ప్రతినిధి పిసి సాంబశివం కోరారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో కుప్పం మండల తెదేపా సమావేశం జరిగింది. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ మండలంలో నారా భువనమ్మ పర్యటన ఉంటుందని పార్టీ శ్రేణులు పర్యటన విజయవంతానికి సహకరించాలని కోరారు. అలాగే కుటుంబ సాధికార సభ్యులు తమకు అప్పగించిన బాధ్యతలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, కడ సభ్యుడు రామచంద్ర, కనీసవేతనాల మండలి సభ్యుడు శరవణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి బార్ అసోసియేషన్‌లో ఏకగ్రీవ ఎన్నికలు

తిరుపతి, మార్చి 21 ప్రభాతవార్త:

తిరుపతి బార్ అసోసియేషన్‌కు సంబంధించిన 2026-27 సంవత్సరానికి నిర్వహిస్తున్న ఎన్నికల ప్రక్రియలో కొన్ని పదవులకు ఏకగ్రీవ ఎన్నికలు జరిగినట్లు శనివారం సాయంత్రం ఎన్నికల అధికారి ఎస్.నవీన్‌కుమార్ తెలిపారు. సభ్యులుగా పోటీ చేసిన అభ్యర్థుల్లో పలువురు స్వచ్ఛందంగా తమనామినేషన్లను ఉపసంహరించుకోవడంతో, కింది పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. జాయింట్ సెక్రటరీగా ఎస్.మనోజ్‌కుమార్, ట్రెజరర్‌గా ఎస్.వాసుమతి, లైబ్రరీ సెక్రటరీగా వి.భార్గవవర్మ యాదవ్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా ఆర్.ఎన్.పి.శ్రీనాథ్ ప్రసాద్, మహిళా ప్రతినిధిగా ఎం.వి.బాలశ్రీ, మిగిలిన పదవులకు పోటీ కొనసాగుతున్నట్లు తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం తిరుపతి బార్‌అసోసియేషన్, అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, జనరల్ సెక్రటరీ పదవులకు తుది అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. ఈ ఎన్నికలు మార్చి 30, 2026న ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు తిరుపతి బార్ అసోసియేషన్ లైబ్రరీ హాలులో నిర్వహించదనున్నాయి. అధ్యక్ష పదవికి టి.గోపిచంద్, ఓ.రాజమాణిక్యం, బి.ఉషాకిరణ్ పోటీలో ఉండగా, ఉపాధ్యక్ష పదవికి జి.హరినాథనాయుడు, జి.మధుసూదన్‌రావు, సి.శంకర్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. జనరల్ సెక్రటరీ పదవికి జోసెఫ్ మార్టిన్, వి.విద్యానాథరెడ్డి పోటీలో ఉన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అభ్యర్థులు సహకరించాలని ఎన్నికల అధికారి కోరారు.

## తవణంపల్లెలో ఘనంగా రంజాన్ వేడుకలు

తవణంపల్లె, మార్చి 21 ప్రభాతవార్త:



రంజాన్ పండుగ పర్వదినాన్ని శనివారం మండలంలోని ముస్లిం సోదరులు సంప్రదాయబద్ధంగా అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మండలంలోని అరగొండ, తవణంపల్లె, తడకర, మత్యం, మైలవారిపల్లె, గాజులపల్లె, కృష్ణాపురం, పొన్నేడుపల్లె, తదితర గ్రామాలలోని ముస్లిం సోదరులు అరగొండ, గాజులపల్లె తదితర గ్రామాలలోని మసీదులు, ఈద్గాల వద్ద ఉదయం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈమేరకు అరగొండలో ముస్లింలు కొత్తబస్టాండులోని మసీదు వద్ద నుండి జొన్నగురకల రోడ్డు లోని ఈద్గా వరకు ర్యాలీగా వెళ్ళి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లింలు చిన్నా,పెద్దా తేడా లేకుండా కొత్త బట్టలు ధరించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. వీరు మాంసాహార భోజనాలతో విందులు ఆరగించి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

***ఐరాలలో...***

***ఐరాల, మార్చి 21 ప్రభాతవార్త:*** రంజాన్ పండుగ పర్వదినాన్ని మండలంలోని ముస్లిం సోదరులు శనివారం అత్యంత భక్తి శ్రద్దలతో అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మండల కేంద్రం ఐరాలతో పాటు మోటకంపల్లె తదితర గ్రామాలలో ముస్లింలు ఆయా ప్రాంతాలలోని మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్యంగా ఐరాలలోని మసీదును రంజాన్‌పండుగ సందర్భంగా విద్యుద్దీపాలతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు ధరించి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలి

-ఎంపీ, ఎమ్మెల్యేచే పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

తవణంపల్లె, మార్చి 21 ప్రభాతవార్త:



గ్రామాల్లో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్‌లు అన్నారు. శనివారం మండలంలోని ఎ.గొల్లపల్లెలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులకు తడి. పొడి చెత్త సేకరణకు వీలుగా చెత్తబుట్టలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశు భ్రంగా వుంచుకోవడం ద్వారా అంటురోగాలు ప్రబలకుండా నివారించవచ్చునని తెలిపారు. ఇదిలా వుండగా మండలంలో లక్షలాది రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్‌లు ప్రారంభోత్సవం చేశారు. ఈమేరకు ఎ.గొల్లపల్లెలో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పాఠశాల భవనం,ఎ.గొల్లపల్లె ఎస్సీవాడలో 21 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనం, ఎల్ఎన్.పురంలో 2.5 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన స్మశాన వాటిర అభివృద్ధి పనులు, వెంగంపల్లెలో 18 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం,ఎం.బోయపల్లెలో 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పాఠశాల ప్రహరిగోడ, గోవిందరెడ్డిపల్లెలో 8.5 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనంలను ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే మురళీమోహన్‌లు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటేశ్వర చౌదరి, జిల్లా ప్రధాన కార ్యదర్శి సునీల్‌చౌదరి, మాజీ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, బంగారుపాళ్యం ఏఎంసీ ఛైర్మన్ భాస్కర్‌నాయుడు, అర్ధగిరి ఆలయ ఛైర్మన్ ఎ.రఘుపతి, అరగొండ సింగిల్‌విండో ఛైర్మన్ ఎ.రంజిత్‌రెడ్డి,క్లస్టర్ ఇన్‌చార్జిలు ప్రవీణ్‌నాయుడు, మోహన్‌నాయుడు, కో.కన్వీనర్ కంప్యూటర్ శివ, డిప్యూటీ ఎంపీడీఓలు రాజశేఖర్, ప్రభుకిరణ్‌కుమార్, ఏఓ వందన, ఉద్యాన అధికారి సాగరికలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీసీతారాములువారి ఆలయ పునర్మిర్మాణానికి భూమిపూజ

తవణంపల్లె, మార్చి 21 ప్రభాతవార్త:

మండలంలోని వెంగంపల్లె గ్రామంలో వెలసిన అతిపురాతన శ్రీసీతాములవారి ఆలయ పునర్మిర్మాణానికి శనివారం శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. సుమారు రెండు వందల ఏళ్ళ క్రితం నిర్మించిన ఈఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో వెంగంపల్లె గ్రామ నివాసి, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నక్కల ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామస్థుల సహకారంతో ఆలయ పునర్మిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసి అందుకు అవసరమైన 1.10 కోట్లు రూపాయల కామన్‌గుడ్ ఫండ్(సిజీఎఫ్) నిధులను దేవాదాయశాఖ నుండి మంజూరు చేయించారు. ఈమేరకు శిథిలావస్థలో వున్న ఈ ఆలయాన్ని గత నెల రోజుల క్రితం కూలగొట్టి తొలగించారు. దీనితో శనివారం ఉదయం ఆలయ పునర్మిర్మాణానికి పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నక్కల ప్రభాకర్‌రెడ్డి దంపతుల చేతుల మీదుగా ఉదయం శాస్త్రోక్తంగా భూమిపూజ చేశారు. అలాగే చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్‌లు సాయం త్రం ఆలయం వద్ద ప్రత్యేకపూజలు నిర్వహిరు. ఈకార్యక్రమంలో చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ చిట్టెమ్మ, ఏఈ ఆనంద్, గ్రామస్థులు, రుత్వికులు పాల్గొన్నారు.

## పలమనేరులో ఘనంగా రంజాన్ పండుగ

పలమనేరు, మార్చి 21. ప్రభాతవార్త:




ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ పండుగను శనివారం పలమనేరులో ఘనంగా జరుపుకున్నారు. నెలవంక కనిపించినట్లు దూర దేశాల నుండి సమాచారం అందడంతో పలమనేరులో శనివారం పండుగ జరుపుకోవచ్చని మత పెద్దలు నిర్ణయించారు. దీంతో ఉదయం 7 గంటల నుండి ఎద్దుల సంతవీధిలోని ఈద్గా మైదానం చేరుకున్నారు. ఈద్గాలో నిర్వహించిన ప్రార్థనలకు సుమారు 5 వేల మంది హాజరయ్యారు. అల్లాహో అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ పిల్లల నుండి పెద్దల వరకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మత పెద్దలు సర్వమత సామరస్యం పాటించాలని బోధనలు వినిపించారు. రంజాన్ అంటే ముస్లింలకు పవిత్రమైన పండుగ అని త్యాగం, ఇస్లాం మతంలోని వెలుగుబాట అని ఉద్బోధించారు. అనురాగం, దయ, కరుణ, కారుణ్యం, నియమం, నిష్ట, ఉపవాసం, విశ్వాసం, దీక్ష, రక్ష, ఆత్మీయత, అనురాగం, అనుబంధం భక్తి, యుక్తి, శక్తి, దాతృత్వం, నేతృత్వం, ఖురాన్ పుట్టుక, మక్కాకు వెలుగు, జగతిదీపం, ధ్యానం వంటి సూక్తులు పాటించాలని సూచించారు. హిందూ ముస్లిం భాయీ భాయీ అన్న విధంగా అందరూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగ పర్వదినాన విందు భోజనాలతో ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ముస్లిం సోదరులు రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో జురుపుకున్నారు.

## రవి కుటుంబీకుల్ని ఫోన్‌లో పరామర్శించిన సిఎం చంద్రబాబు

శాంతిపురం, మార్చి 21 ప్రభాతవార్త

చిత్తూరు జిల్లా ఐటిడిపి విభాగం కార్యదర్శి,శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లికి చెందిన రవికుమార్ శుక్రవారం రాత్రి లారీ ఢీకొని రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిఎం చంద్రబాబునాయుడు రవి కుటుంబీకులతో శనివారం ఫోన్‌లో మాట్లాడారు. రవిత ండ్రి, భార్య, తల్లితో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని మీకు ఏ రీతిలో ఆదుకోవాలో ఆవిధంగా తప్పక ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. రవి మృతి చె ందడం బాధాకరమన్నారు. రవి భార్య పదవ తరగతి దాకా చదువుకున్నట్లు తెలిపింది. పార్టీ పరంగా తాను అన్ని విధాలా తగిన సాయం అందించి ఆదుకుంటానని సిఎం పేర్కొన్నారు. అలాగే మంత్రి నారా లోకేష్ సైత ం రవి మృతి పట్ల ఎక్స్‌లో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పార్టీలో చురుగ్గా పనిచేసిన రవి పార్టీ కోసం అంకితభావంతో ముందుండే కార్యకర్త అన్నారు. ఆయన మృతి పార్టీకి, ఆయన కుటుంబానికి తీరని లోటు అన్నారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని వారి కుటుంబీలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు,

## రోడ్డు ప్రమాదంలో టిడిపి కార్యకర్త మృతి

రామకుప్పం, మార్చి 21ప్రభాతవార్త



మండలంలోని మణీంద్రం పంచాయతీ అత్తికుప్పం గ్రామానికి చెందిన శ్రీనివాసులు రోడ్డు ప్రమాదంలో గాయపడి శనివారం మృతి చెందాడు. బ్రతుకు జీవనం కోసం కుటుంబ సభ్యులతో బెంగళూరు ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వారం రోజుల క్రితం సాయంత్రం విధులు ముగించుకొని బెంగళూరు నుంచి హోస్కోట వస్తుండగా స్పీడ్ బ్రేకర్ వద్ద నిదానం చేయగా వెనుక భాగం నుంచి వేగంగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు అతని కడుపుపై దోసుకువెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. టిడిపి నేతలు, కార్యకర్తలు ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి, వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## రామకుప్పంలో ఘనంగా రంజాన్ పండుగ

రామకుప్పం,మార్చి 21ప్రభాతవార్త



మండలంలో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు వైభవంగా జరుపుకున్నారు. శనివారం ఉదయం జామియా, మదీనా, మసీదుల్లో భక్తిశ్రద్ధలతో ప్రార్థన నిర్వహించి స్థానిక ఈద్గా వద్ద ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. మత గురువులు ఖురాన్ యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. సమాజంలో ఎలా జీవించాలో ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని సూచించారు. అనంతరం ప్రార్థనలు చేసి ఒకరికొకరు అలింగణం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపున్నారు. ఈ కార్యక్రమంలో మదపెద్దలు మత గురువులు పాల్గొన్నారు.

## గోసంరక్షణ ట్రస్ట్‌కు లక్ష విరాళం

కాణిపాకం, మార్చి 9 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శ్రీసిద్ది వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు ఓ భక్తురాలు లక్ష రూపాయలను విరాళంగా అందించారు. ఈమేరకు కడపకు చెందిన బాగ్యలక్ష్మమ్మ అనే భక్తురాలు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమొత్తాన్ని దాతలు కుటుంబసభ్యులతో కలిసి ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడులకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## గణనాధుని దర్శించుకున్న మాజీ డీజీపీ

కాణిపాకం, మార్చి 21 ప్రభాతవార్త:



రాష్ట్ర మాజీ డీజీపీ, హోంశాఖ ప్రభుత్వ సలహాదారుడు ఆర్‌పీ.ఠాకూర్ శనివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.వారికి వేదమం పడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, అదనపు ఎస్పీ రాజశేఖర్‌రాజు, చిత్తూరు డీఎస్పీ ప్రభాకర్, ఏఈఓ రవీంద్రబాబు,సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవితదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగోన్నతితో బాధ్యతగా పనిచేయాలి

కాణిపాకం, మార్చి 21 ప్రభాతవార్త:



ఉద్యోగోన్నతితో మరింత బాధ్యతగా పనిచేయాలని కాణిపాకం దేవస్థానం ఛైర్మన్ వి.మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్‌లు సూచించారు.దేవస్థానంలో రికార్డు అసిస్టెంట్‌లుగా పనిచేస్తున్న టి.లక్ష్మీదేవి, ఎ ం.పార్వతి, విఘ్నేష్‌లకు జూనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి కల్పిస్తూ శనివారం ఈఓ పెంచల కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈమేరకు ఉత్తర్వుల కాఫీలను ఆలయ ఛైర్మన్ వి.మణినాయుడు,ఈఓ పెంచల కిషోర్‌లు ఈఓ కార్యాలయంలో వారికి అందజేశారు. ఈసందర్భంగా ఛైర్మన్, ఈఓలు మాట్లాడుతూ ఉద్యోగోన్నతితో మరింత బాధ్యతగా సూచించారు.అలాగే పనితీరును మెరుగు పరుచుకోవాలని తెలిపారు.

## 24న పలమనేరులో సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

పలమనేరు, మార్చి 21, ప్రభాతవార్త:



పలమనేరు నియోజకవర్గంలోని సమస్యలపై ఈ నెల 24న సిపిఐ ఆధ్వర్యంలో పలమనేరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి నాగరాజు తెలిపారు. శనివారం పలమనేరులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హత గల పేదలందరికీ పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని. అర్హులైన వికలాంగులు, వితంతువులు, వృద్దులకు పింఛన్లు మంజూరు చేయాలనే డిమాండ్లతో ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు చెన్నకేశవులు, పిఆర్ ప్రకాష్, గుర్రప్ప, గజేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అభివృద్ధిలో భార్య పాత్ర కీలకం

భారతీయ మజ్దూర్ సంఘ్ తిరుపతి జిల్లా అధ్యక్షులు
తిరుపతి కలెక్టరేట్, మార్చి 21 ప్రభాతవార్త :




భర్త ఆర్థిక అభివృద్ధిలో భార్య పాత్ర కీలకమని భారతీయ మజ్దూర్ సంఘ్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఆకుల సుబ్రహ్మణ్యం సతీష్ కుమార్ అన్నారు. భారతీయ మజ్దూర్ సంఘ్ తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక గాంధీ రోడ్ లో మహిళ ఆటో డ్రైవర్లు వృత్తి జీవితంలో వారి ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆకుల సుబ్రహ్మణ్యం సతీష్ రాయల్ హాజరై మాట్లాడారు. మహిళ ఆటో డ్రైవర్లు నీతి నిజాయితీకి మారుపేరు అన్నారు.ఆటో డ్రైవర్ల వృత్తి నిత్య జీవితంలో వారి ఎదుర్కొంటున్న సమస్యలను అభిప్రాయాలను తెలుసుకుని వారి కుటుంబ బాధ్యత ,ఆర్థిక అభివృద్ధికి , వారి భద్రత గురించి తగు సలహాలు సూచనలను అందజేశారు. పురుషాధిక్యత ఉన్న సమాజంలో మహిళలు వారి సమస్యలను ఏ విధంగా ఎదుర్కోవాలి, తదితర అంశాలపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. అంతేకాకుండా వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసేందుకు ఆయన చేస్తున్న కృషిని మహిళ ఆటో డ్రైవర్లు అభినందించారు. గౌరవప్రదంగా ఆటో వృత్తిని ఎంచుకొని వారి కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలిచిన మహిళలను ఆయన శాలువా పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.బీఎంఎస్ కోశాధికారి రవి కుమార్ మాట్లాడుతూ మహిళ ఆటో డ్రైవర్లు పడుతున్న కష్టనష్టాలను తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో తొలి మహిళా ఆటో డ్రైవర్ తులసి , మహిళా ఆటో డ్రైవర్ల అధ్యక్షురాలు కుమారి లక్ష్మి ౖ , మహిళా ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

## బాబు జాబ్ క్యాలెండర్ ఒట్టి దగా

.. వైయస్ఆర్ యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ హేమంత్ రెడ్డి
తిరుపతి కలెక్టరేట్, మార్చి 21 ప్రభాతవార్త



చంద్రబాబు ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ఒట్టి దగా అని, ఆయనెప్పుడూ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు శాపంగా ఉంటుందని వైయస్ఆర్ యువజన విభాగం రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ హేమంత్ రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ గడిచిన 22 నెలలలో రాష్ట్రంలో 1.72 లక్షల ఉద్యోగాలు ఖాళీ అయితే అందులో 10!! కూడా జాబ్ క్యాలెండర్ లో లేవని ఆవేదన వ్యక్తం చేశాయి. ఉగాది నాడు చంద్రబాబు జాబ్ క్యాలెండర్ విడుదల ప్రకటన సందర్భంగా ఓ లక్ష లేదా 50 వేల ఉద్యోగాలు ప్రకటన వస్తుందని ఆశగా ఎదురు చూసిన నిరుద్యోగులు దారుణంగా మోసపోయారని అన్నారు.నిరుద్యోగులు, యువత నుండి వస్తున్న విమర్శలకు సమాధానం చెప్పలేక కేవలం 10060 ఉద్యోగాలను మాత్రమే ప్రకటించారని అన్నారు. అది కూడా 4 విడతల్లో 41 నోటిఫికేషన్ల ద్వారా భర్తీ చేస్తామని అంటున్నారని మండిపడ్డారు. టీచర్ పోస్టులు, గ్రామ సచివాలయ ఉద్యోగుల సమస్యలు పెరుగుతున్నాయని, కనీసం 10,060 ఉద్యోగాలను భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. చంద్ర బాబు అధికారంలోకి వచ్చాక లక్షల ఉద్యోగాలు

## వినోబా నగర్ బీటీ రోడ్డు, హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నాగలాపురం, మార్చి 21 ప్రభాతవార్త:



నాగలాపురం వినోబానగర్ తారు రోడ్డుని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం శనివారం ప్రారంభించారు. నాగలాపురం మేజర్ పంచాయతీ వినోబానగర్ ప్రజల యొక్క 50 సంవత్సరాల తారు రోడ్డు కలను నెరవేర్చిన ఎంపీటీసీ ప్రేమ సెల్వకుమార్ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం అదే గ్రామంలో నిర్మాణం పూర్తి చేసిన హెల్త్ క్లినిక్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. తమ గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన బీటీ రోడ్డు నిర్మాణానికి అన్ని విధాలుగా సహకరించిన ఎమ్మెల్యేకు ప్రజలు మంగళహారతి పట్టి గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వినోబానగర్ బీటీ రోడ్డు కోసం గత ప్రభుత్వంలో పెద్ద పోరాటమే చేశానన్నారు. అప్పట్లో ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయించిన రోడ్డు నిర్మాణం చేపట్టలేకపోయానని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంవచ్చిన వెంటనే ప్రతిపాదన పంపగా వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. అలాగే హెల్త్ క్లినిక్ నిర్మాణం వల్ల ఈ ప్రాంత ప్రజలకు స్థానికంగా వైద్య సేవలు అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వైద్యం కోంస హెల్త్ క్లినిక్‌కు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారి, సిబ్బందిని సూచించారు. కార్యక్రమంలో ఎస్.సెల్వకుమార్, ఎస్.ఎం.సురేష్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, రాజు మాణిక్యం, పద్దురాజు, బాబు మొదలియార్, జ్యోతిస్వామి, నాగయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో ఈద్

ప్రార్థనల్లో పాల్గొన్న మోహిత్ రెడ్డి
చిన్నగొట్టిగల్లు మార్చి 21 ప్రభాతవార్త

చిన్నగొట్టిగల్లు మండలం లో రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్ గా మైదానాలు ప్రార్థనలతో నిండిపోయాయి ఒక నిర్ణిత సమయంలో ముస్లిం సోదరులు నమాజ్ చేసి ఒకరికొకరు ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు చిన్నగొట్టిగల్లు పంచాయతీలోని ఈద్గా మైదానం వద్దకు చేరుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అక్కడి ముస్లిం మత పెద్దలను కలిశారు. అల్లాహ్ అందరికీ మంచి చేయాలని ఆకాంక్షి స్తూ వారితో కలసి ప్రార్థనలు జరిపారు. అనంతరం అక్కడ పవిత్ర ప్రార్థనలు చేస్తున్న మైనారిటీ సోదరులను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందుగా స్థానిక మైనారిటీ నాయకులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని సత్కరించి ఈద్గా మైదానం వద్దకు సాదరంగా స్వాగతం పలికి తీసుకువెళ్లారు. అయన వెంట ఎక్స్ డీసీఎంస్ ఛైర్మన్ సహదేవరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మోహన, నాయకులు బావజన్, అక్బర్,ఖదీర్,భాస్కర్ రెడ్డి,దమరక గుప్తా,సర్పంచ్ మనోహర తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

## స్విమ్స్ పిడియాట్రిక్స్ విభాగం ఆధ్వర్యంలో



## 28 వారాల బేబీకి ఆధునిక చికిత్స

తిరుపతి హెల్త్, మార్చి 21, ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల పీడియాట్రిక్స్ విభాగం వారి ఆధ్వర్యంలో 28 వారాల బేబీకి ఆధునిక చికిత్సను అందించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. రామ్ తెలియజేశారు. పిడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్. పునీత్ గారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా, కురబలకోట మండలం, లక్కినేనిపల్లి గ్రామానికి చెందిన పూజిత 05.02.2026వ తేదీ స్విమ్స్ గైనకాలజీ విభాగంలో అడ్మిట్ అయి అదే రోజున ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని, కానీ పుట్టిన బిడ్డ నెలలకు ముందే (7వ నెలలోనే) జన్మించడం వలన బేబీకి ఊపిరితిత్తులు మెచ్యూరిటీ లేకుండడం వలన బేబీకి సర్ఫెక్టెంట్ ఇచ్చి పీడియాట్రిక్స్ ఎన్.ఐ.సీ.యూ విభాగంలో వెంటిలేటర్‌లో ఉంచి చికిత్సను అందించినట్లు తెలిపారు. రెండవ వారంలో బేబీకి నెక్రోటైజింగ్ ఎంటరో కొలైటిస్ కాంప్లికేషన్స్‌కు వైద్యం కూడా అందించినట్లు తెలిపారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్. ఆర్వి కుమార్ మాట్లాడుతూ పూజిత బేబీ 28 వారాలకే జన్మించడం వలన బేబీకి పీడియాట్రిక్స్ విభాగంలో ఎన్ఐసియు నందు పూర్తిస్థాయిలో చికిత్సను అందించినట్లు తెలిపారు. ఈ

## ఎస్‌పి డబ్ల్యు డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థినుల సమ్మేళనం

తిరుపతి విద్య మార్చి 21 ప్రభాతవార్త




శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాలలో పూర్వ విద్యార్థినుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ డా. టి. నారాయణమ్మ అధ్యక్షత వహించి, విద్యతో పాటు జీవిత విలువలను అలవరచుకోవాలని విద్యార్థినులకు సూచించారు. పూర్వ విద్యార్థినులు కళాశాల అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.ముఖ్య అతిథి కుసుమ కుమారి విద్యార్థినులు క్రమశిక్షణ, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని చెప్పారు. అపర్ణాదేవి గ్రంథాలయ వినియోగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యతను వివరించారు.ఇతర అతిథులు విద్య ఆత్మస్థైర్యాన్ని పెంచుతుందని, కష్టపడి పనిచేస్తే విజయాన్ని సాధించవచ్చని సూచించారు. తస్లీమా సుల్తాన్ సేవా దృక్పథం, తల్లిదండ్రుల పట్ల బాధ్యత గురించి వివరించారు.సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ డా విద్యుల్లత, ట్రెజరర్ డా ఉమాదేవి, వైస్ ప్రెసిడెంట్ డా భువనేశ్వరి దేవి, సుజాలలిత, డా వై శిరీష, ఎం సరస్వతి, డా వై సునీత, డా బి లక్ష్మీ ౖ, ఇందిరా, డా నిగార్ సుల్తానా, పి.ఆర్ భారతి, అధ్యాపకులు , విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కేంద్ర సలహా కమిటీ సభ్యునిగా డాక్టర్ పి.సి. రాయులు

తిరుపతి విద్య, మార్చి 21 ప్రభాతవార్త

తిరుపతికి చెందిన ప్రముఖ దాత డాక్టర్ పి.సి. రాయులును కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఖిహిందీ సలహా కమిటీఖి సభ్యునిగా నియమించింది. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగుతారని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రైల్వే శాఖ, ఎం.ఎస్.ఎం.ఈ వంటి పలు కీలక కేంద్ర మంత్రిత్వ శాఖల్లో సభ్యునిగా పనిచేసిన అపార అనుభవం ఆయనకు ఉంది. ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, పోర్ట్స్ అండ్ షిప్పింగ్ వంటి విభాగాల్లోనూ ఆయన సేవలు అందిస్తున్నారు. పరిపాలన మరియు విధాన సలహాదారుగా ఆయనకున్న నైపుణ్యం, మంత్రిత్వ శాఖ పనుల్లో హిందీ భాషా అమలును పర్యవేక్షి ౦చడానికి ఎంతో దోహదపడుతుందని అధికారులు వెల్లడించారు.

## తిరుపతిలో పూల్డ్ క్యాంపస్ డ్రైవ్ విజయవంతం



తిరుపతి విద్య, మార్చి 21 ప్రభాతవార్త

తమిళనాడులోని చెన్నైకి చెందిన వీల్స్ ఇండియా కంపెనీ కోసం తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో పూల్డ్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో ఆటోమొబైల్, ఈ సి ఈ ,ఈఈఈ ,ఈ సి ఐ ఐ మెకానికల్ విభాగాలకు చెందిన చివరి సంవత్సరం డిప్లొమా విద్యార్థులు పాల్గొన్నారు.ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల పరిధిలోని వివిధ పాలిటెక్నిక్‌ల నుండి రాత పరీక్షలో అర్హత సాధించిన 58 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. హెచ్ఆర్ , టెక్నికల్ బృందాలు రెండు దశల్లో వ్యక్తిగత ఇంటర్వ్యూలను నిర్వహించి, అభ్యర్థుల సాంకేతిక నైపుణ్యాలను పరీక్షి ౦చాయి.ఇంటర్వ్యూల అనంతరం 20 మంది విద్యార్థులను తుది ఎంపిక జాబితాలో ఎంపిక చేసినట్లు కళాశాల యాజమాన్యం వెల్లడించింది.ఎంపికైన అభ్యర్థులకు కంపెనీ నుంచి మెయిల్ ద్వారా ఆఫర్ లెటర్లు అందించనున్నట్లు తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన ప్లేస్‌మెంట్ అవకాశాలను కల్పించడంలో ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తోంది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై. ద్వారకానాథ రెడ్డి, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రాధ, సిబ్బంది , వీల్స్ ఇండియా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేవునికి చేరువ చేసే పవిత్ర కాలం రంజాన్

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



తిరుపతి విద్య, మార్చి 21 ప్రభాతవార్త

ముస్లింలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. రంజాన్ సందర్భంగా శనివారం ఉదయం ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రంజాన్ మాసం ఆధ్యాత్మిక క్రమశిక్షణతో పాటు ఆత్మపరిశీలనకు దారి తీసే పవిత్ర కాలమని పేర్కొన్నారు. దేవునికి దగ్గరయ్యే అవకాశం ఈ నెలలో లభిస్తుందని తెలిపారు.ముస్లింలు తమ సంపాదనలో కొంత భాగాన్ని దానం చేయడం అభినందనీయమని, ఫిత్రా దానం ద్వారా పేదలకు సహాయం చేయడం ఖురాన్ బోధించే గొప్ప లక్షణమని చెప్పారు. సత్ప్రవర్తనతో జీవించడం రంజాన్ మాసం నేర్పుతుందని పేర్కొన్నారు.ముస్లింల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కట్టుబడి ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మబ్బు దేవనారాయణ రెడ్డి, జనసేన యువ నాయకుడు ఆరణి మదన్, మైనారిటీ నాయకులు మహబూబ్ బాషా, ఎస్.కే. బాబు, ఈద్గా కమిటీ ఛైర్మన్ రఫీ, రాజా రెడ్డి, జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులతో మాజీ ఎమ్మెల్యే హేమలత



వరదయ్యపాలెం, మార్చి 21, ప్రభాతవార్త

ముస్లింల పవిత్రమైన పండగ రంజాన్ సందర్భంగా శనివారం వరదయ్యపాలెంలోని ముస్లిం సోదరలను కలిసిన మాజీ ఎమ్మెల్యే హేమలత అందరిని ఆప్యాయంగా పాలకరిస్తూ అందరికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నాయకులు ఆమెకి ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే హేమలత వరదయ్యపాలెం ముస్లింపాళెంలో రంజాన్ నాడు ప్రార్థనలు నిర్వహించే ఈద్గా వద్దకు వెళ్లి సీతలపానీయం అందిస్తూ ముస్లిం సోదరులను ప్రతిఒక్కరిని పలకరిస్తూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ముస్లింపాళెంలోని యునస్ ఇంట్లో ఆత్మీయంగా ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. అనంతరం వరదయ్యపాలెంలో అనారోగ్యంగా ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నూతలపాటి శ్రీనివాసుల నాయుడుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో రంజాన్

వరదయ్యపాలెం, మార్చి 21, ప్రభాతవార్త

మండలంలోని రాజీవ్ నగర్ షాది మహల్, ఈద్గా మైదానంలో రంజాన్ పండు గను భక్తి శ్రద్ధలతో ముస్లింలు జరుపు కున్నారు. వరదయ్యపాలెం మండల కేంద్రంలోని మర్కజ్ మజీద్ వద్ద రంజాన్ పండుగ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం అధిక

## భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు

వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
చంద్రగిరి, మార్చి 21 ప్రభాతవార్త:



భక్తిశ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షలు పూర్తి చేసుకున్న ముస్లీమ్ సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం చంద్రగిరి ఈద్గా మైదానంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మస్తాన్ ఆధ్వర్యంలో ముస్లీమ్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ మానవాళికి హితాన్ని భోధిస్తుందన్నారు. పార్టీలకతీతంగా ప్రతి కుటుంబం కలసి జరుపుకునే ఈ పండుగ రోజున ప్రతి ముస్లీమ్ సోదరుడికి రంజాన్ శుభాకాంక్షలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మావిళిరెడ్డి గారి హేమేంద్రకుమార్ రెడ్డి, ఎంపిటిసిలు బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, మాదవరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఔరంగజేబు, వైసిపి మండల అధ్యక్షుడు కొటాల చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిద్దిఖ్ భాషా, వాలంటరీ విభాగం మండల అధ్యక్షుడు సూరి, నాయకులు ప్రకాష్ రెడ్డి, పాకాల చరణ్, బాహర్, మట్టి నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంటలో ఘనంగా రంజాన్ వేడుకలు

రేణిగుంట మార్చి 21 ప్రభాతవార్త



రేణిగుంట పట్టణం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం అల్లాహు అక్బర్ ... నామస్మరణతో మారుమోగింది. పార్టీలకతీతంగా మైనార్టీ సోదరులు రేణిగుంట పెద్ద మసీదు నుండి ఈద్గా మైదానం వరకు" అల్లాహు అక్బర్ " పవిత్ర నామాన్ని స్మరిస్తూ పెద్ద ఊరేగింపుగా చేరుకున్నారు. ఈద్గా వద్ద మత పెద్దలు, మసీదుల ముత్తవల్లీలు ఆఫీస్ సాబ్, అష్రఫ్ అలీ, ఖలీల్ మోజన్ ల సమక్షంలో ప్రార్థనలు చేశారు. పెద్దలు పవిత్ర రంజాన్ పండుగ యొక్క విశిష్టతను వివరిస్తూ.. కుల మతాలకు అతీతంగా అందరూ సోదర భావంతో కలిసి జీవించాలని బోధనలు చేశారు. పేదలకు సేవ చేస్తే అల్లాకు సేవ చేసినట్లేనని తెలిపారు. నమాజు అనంతరం చిన్న పెద్ద తేడా లేకుండా కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లిం భాయి భాయి అంటూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. పేదలకు విరివిగా దానాలు చేశారు. పలువురు యువ మైనారిటీ నేతలు ఈద్గా వద్దకు నమాజ్ కు వస్తున్న అందరికీ శీతల పానీయాలు అందజేశారు. నమాజులో మహబూబ్ బాషా, మహమ్మద్ రసూల్, జీకే మునీర్, ఆఫ్రోజ్,రఫీ ఉల్లా, షఫీ ఉల్లా, షంషీర్, సైకిల్ షాపు అలీ, పెద్ద సంఖ్యలో ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు సాదర స్వాగతం

రేణిగుంట మార్చి 21 ప్రభాతవార్త




రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు రేణిగుంట విమానాశ్రయంలో శనివారం సాదర స్వాగతం లభించింది. శ్రీవారి దర్శనార్థం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆయనకు విమానాశ్రయంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, జిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రేణిగుంట మండలం బిజెపి ఉపాధ్యక్షుడు రాజా రాయల్, ముదిరాజ్ సంఘం తిరుపతి జిల్లా కన్వీనర్ ఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కుర్రకాలవ వేణు ముదిరాజ్, హరీష్ భరత సాయి,రవితదితరులువీడ్కోలుపలికారు.అనంతరంమంత్రి రోడ్డు మార్గంలో తిరుమల బయలుదేరి వెళ్లారు.

## తిరుపతిరూరల్‌లో తాగునీటి ఎద్దడికి ముందస్తు చర్యలు

–తక్షణ నిధుల కోసం ఎంపిపి మాధవరెడ్డి విజ్ఞప్తి
తిరుపతిరూరల్, మార్చి21 ప్రభాతవార్త:



తిరుపతిరూరల్ మండలంలో రోజురోజుకి పెరుగుతున్న వేసవి తీవ్రత కారణంగా తాగునీటి సమస్య తీవ్రమవుతున్న నేపథ్యంలో తక్షణ నిధులు విడుదల చేయాలని తిరుపతిరూరల్ మండలాధ్యక్షుడు విడుదల మాధవరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం జరిగిన జడ్పి స్టాండింగ్ కమిటీ సమావేశం అనంతరం ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పి చైర్మెన్ గోవిందప్ప శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిసి మండల పరిస్థితిని వివరించారు. మండలంలోని పలు గ్రామాల్లో బోర్లు ఎండిపోవడం, నీటిమట్టం పడిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపిపి వివరించారు. ముఖ్యంగా డ్రై ప్రాంత గ్రామాల్లో మహిళలు, వృద్ధులు తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన వస్తోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం మండలంలో తాగునీటి సమస్య పునరావృతమవుతుండటంతో తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

**అత్యవసర చర్యలకు ప్రాధాన్యం**

తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు తక్షణ చర్యలు అవసరమని మాధవరెడ్డి తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త బోర్లు డ్రిల్ చేయడం, పాడైన బోర్లను మరమ్మత్తులు చేపట్టడం, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పెంచడం వంటి తాత్కాలిక చర్యలు వెంటనే అమలు చేయాలన్నారు.

**ప్రజాప్రతినిధుల సమన్వయం కీలకం**

ఈ సమస్య పరిష్కారానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షిస్తూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం జడ్పిటిసి వల్లేటి డిల్లీభాను కుమార్‌రెడ్డి, యర్రవారిపాలెం జడ్పిటిసి కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపు నారాయణవనం గ్రామ పంచాయతీ వేలంపాట : ఇంచార్జ్ ఇఓ

నారాయణవనం, మార్చి 21 ప్రభాతవార్త :

నారాయణవనం మేజర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈనెల 23వ తేది ఉదయం 10గంటలకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి, డిప్యూటీ ఎంపిడిఓ ప్రసన్నకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారపుసంత, టూరిస్టు బస్టాండ్, దినసరి కూరగాయల మార్కెట్, ఆటో స్టాండ్, జంతు వదశాల, షాపింగ్ కాంప్లేక్స్ రూములు 2,4,5,3, మహిళా కోఆఫరేటివ్ సూపర్ బజార్ వేలంపాటలో పాల్గొనే పాటదారులు ముందుగానే డిడిలు తీసుకోవాలన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## ఇసుక దందాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులా



నాయుడుపేట, మార్చి 21 ప్రభాతవార్త: పెళ్లకూరు మండలం కలవకూరు స్వర్ణముఖి నదిలో ఇసుక అక్రమ దందా కొనసాగు తుందని వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అధికార ప్రతినిధి చిందేపల్లి మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన స్వర్ణముఖి నదిని తన అనుచరులతో కలసి పరిశీలించారు. హిటాచి ముందు బైటాయించి నిరసన తెలిపారు. స్వర్ణముఖి నదిలో కాంట్రాక్టర్ అక్రమ ఇసుక దందా కొనసాగిస్తూ మైనింగ్ నిబంధనలను తుంగలో తొక్కి స్వర్ణముఖి నదిని ఎడారిగా మారుస్తున్నారని రాబోయే రోజుల్లో నీటి చుక్క కొరత ఏర్పడుతుందని ఆయన మండిపడ్డారు. మొన్నటికి మొన్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యతోకలిసి మాజీ ఎండీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి స్థానిక కొంతమంది రైతులతో పరిశీలించిన ఆయన ఇదేమి అక్రమ దందా అని ప్రశ్నించినందుకు ఆయనతో పాటు మరో 20 మంది రైతులు పై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేసి వేధిస్తూన్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు పై నిప్పులు చెరిగారు. మీరు చేస్తున్న అన్యాయ అక్రమాలను ప్రశ్నిస్తే కేసులు కేసులు పెడతారా అంటూ దుయ్యబట్టారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని రాష్ట్రం అమలు చేస్తూ ఈ రాష్ట్రాన్ని ఏ దిశకు తీసుకెళుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ కాంట్రాక్టర్ చేస్తున్న దౌర్జన్యాలను అరికట్టి స్వర్ణముఖి నదిలో అక్రమ ఇసుక దందాను ప్రభుత్వం రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## లోకేష్ నిరుద్యోగ యువతకు వరం



పెళ్లకూరు, మార్చి 21 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా, ఐటీశాఖ మంత్రి లోకేష్ ఒక వరం లాగా దొరకడం రాష్ట్ర నిరుద్యోగ యువత అదృష్టం అన్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన రాష్ట్ర మంత్రి లోకేష్ నిరుద్యోగ యువతకు జాబ్ కేలండర్ విడుదల చేస్తూ పదివేల అరవై ఉద్యోగాలను విడుదల చేశారు. ఈ జాబ్ క్యాలెండర్ విడుదలపై మండల తెదేపా అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆనందం వ్యక్తం చేస్తూ నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి నారా లోకేష్ నిరంతరం శ్రమిస్తూ రాష్ట్రానికి అనేక రకాల కంపెనీలను తీసుకురావడం ఒక యజ్ఞం లాగా భావిస్తున్నాడన్నారు. గత ప్రభుత్వం జాబ్ కేలండర్లు విడుదల చేయకుండా నిరుద్యోగ యువతకు ద్రోహం చేసిందన్నారు. నిరంతరం ప్రజల కోసమై పాటుపడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం తపిస్తున్న నారా లోకేష్ లాంటి నాయకుడు దొరకడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. ఈ సందర్భంగా మండల తెదేపా నాయకులకు ప్రజలకు తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలును తెలియజేశారు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



నాయుడుపేట, మార్చి 21 ప్రభాతవార్త: ముస్లింలకు అతి ముఖ్యమైన రంజాన్ పర్వదిన పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహి ంచుకున్నారు. శుక్రవారం సాయంత్రం నెలవంక దర్శనంతో శనివారం రంజాన్ పర్వదినంగా ముస్లిం పెద్దలు నిర్ణయిం చారు. దీంతో ఉదయం నుంచే నాయు డుపేట లోని జామియా, మక్కా, అమిర్మషావలి, నూర్ మసీద్ తదితర చోట్ల మసీదులలో ఈదల్ ఫితర్ నమాజ్‌ను ముస్లింలు పెద్దసంఖ్యలో పాల్గొని అత్యంత వైభవంగా నిర్వహించారు. మోలానాలు రంజాన్ పండుగ యొక్కముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. పట్టణంలోని జామియా మసీదు సమీపంలో ఈద్గా వద్ద జరిగిన రంజాన్ ప్రార్ధనలలో మాజీ ఎంపీ,నెలవల సుబ్రహ్మణ్యం పార్టీ నాయకులతో కలిసి పార్ధనలలో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నెలవల మాట్లాడుతూ ముస్లీంలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఈగ్దా కోసం ప్రభుత్వం స్థలం కేటాయించేలా తనవంతు కృషిచేస్తామన్నారు. ముస్లీంలు అధిక సంఖ్యలో ఉన్న పలు ప్రాంతాల్లో రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం జామియా మసీదు మోలానాను నెలవల కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, టీడీపీ పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, మండల అధ్యక్షులు కామిరెడ్డి అశోక్‌రెడ్డి,మైలారి రాజశేఖర్, శ్రీ పోలేరమ్మ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, ముత్యాలయ. గూడూరు సుధీర్, పొట్లపూడి రాజేష్. టెక్సమో మోటార్స్ కుబేర్ మణి తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



సూళ్లూరుపేట, మార్చి 21 ప్రభాతవార్త: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని మన్నారుపోలూరు గ్రామంలో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రార్ధనల్లో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. శనివారం రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈద్గా వద్ద పెద్దఎత్తున తరలివచ్చిన ముస్లింలు ప్రార్ధనలు చేశారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి వారితో కలిసి కొద్దిసేపు ప్రార్ధనల్లో పాల్గొన్నారు. అల్లా నియోజకవర్గ ప్రజలందరినీ చల్లని చూపు చూడాలని, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రార్ధనలు చేయాలని కోరారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ ఎజి కిషోర్, తిరుమూరు సుధాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే నెలవల



సూళ్లూరుపేట, మార్చి 21 ప్రభాతవార్త: రెండురోజులు పాటు జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి శనివారం రేణిగుంట విమానాశ్రయంలో టిడిపి నేతలు, జిల్లా అధికార యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆయనకు మర్యాదపూర్వకంగా వీడ్కోలు పలుకుతూ నియోజకవర్గ సమస్యలను వివరించారు. స్పందించిన ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు త్వరలోనే నియోజకవర్గానికి వస్తానని, సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

## గురుకుల పాఠశాలలో తనిఖీలు



సూళ్లూరుపేట, మార్చి 21 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని బాలయోగి గురుకుల పాఠశాలలో ఎస్సీ కార్పొరేషన్ సభ్యులు శ్రీపతి బాబు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో ఏర్పాట్లపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు భోజన సదుపాయం సక్రమంగా లేదని, త్వరితగతిన సరిదిద్దుకోవాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. విద్యార్థులను అడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు. సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేసి తగిన చర్యలు తీసుకుంటామని శ్రీపతి బాబు తెలిపారు.

## రంజాన్ త్యాగానికి,మత సామరస్యానికి ప్రతీక



నాయుడుపేట, మార్చి 21 ప్రభాతవార్త: ముస్లిం సోదర,సోదరీమణులకు తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం ఆయన రంజాన్ సందర్భంగా మండలంలోని మేనకూరు మసీదులో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఆయనను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా టీడీపీ నేత కట్టా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పవిత్రతకు,త్యాగానికి,మత సామరస్యానికి రంజాన్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. భక్తిశ్రద్ధలతో, ఆనందంగా పండుగ చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఇంటా శాంతి,ఆనందం నిండాలని, కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులకు కట్టా వెంకటరమణారెడ్డి పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో మేనకూరులోని ప్రభుత్వ స్థలంలో ముస్లింలకు మసీదు నిర్మించి ఇచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## చెంచమ్మ ఆలయంలో చోరీ ... నగలు అపహరణ

పెళ్లకూరు, మార్చి 21 ప్రభాతవార్త: మండలంలోని చిల్లకూరు గ్రామంలో ఉన్న చెంచమ్మ ఆలయం తలుపులు పగలగొట్టి చోరీకి పాల్పడ్డ ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికులు కథనం మేరకు కొంత మంది గుర్తు తెలియని దుండగులు గ్రామంలో ఉన్న చెంచమ్మ ఆలయం తలుపులు పగలగొట్టి అమ్మవారి నగలను ఉండిను పగలగొట్టి అందులో ఉన్న నగదును అవహరించక పోయినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని క్లూస్ టీం ద్వారా ఫింగర్ ప్రింట్స్ సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పెళ్లకూరు పోలీసులు తెలిపారు.

## ముస్లింల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



వెంకటగిరి, మార్చి 21 ప్రభాతవార్త : ముస్లింల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని ఈద్గాలో రంజాన్ సందర్భంగా ముస్లింలతో కలిసి ఎమ్మెల్యే ప్రార్ధనలు నిర్వహించారు. ముస్లింల కొరకు 6000 కోట్ల రూపాయలు కార్పొరేషన్‌కు మంజూరు చేసినట్లు చెప్పారు. ఇమాముల జీతాల కోసం 45 కోట్ల రూపాయలు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. దర్గాలో అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘ నాయకులు గౌస్ బాషా, కరిముల్లా, మస్తాన్, ఏఎంసీ చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఈదుల్ ఫితర్ ప్రార్ధనలు



వాకాడు, మార్చి 21, ప్రభాతవార్త: వాకాడులోని రంజాన్ పండుగ సందర్భంగా శనివారం ఈద్గాలో మత గురువు హిదయ్ తుల్లా ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఈదుల పితర్ ప్రార్ధనలు జరిగాయి. ఈ సందర్భంగా మత గురువు హితయ్ తుల్లా మాట్లాడుతూ దేవుని కరుణ కటాక్షాలతో ఈ నెల ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని. ఈ నెలలో కూడా మనము దేవుని కృపను పొందకుంటే మనిషి జన్మ వృధా అని అన్నారు. 30 రోజులు కఠోర ఉపవాస దీక్షలు సాధించిన వారికి ఈరోజు అల్లా ప్రతిఫలం అందించే పవిత్ర దినము అని అన్నారు. రంజాన్ పర్వదినాన ముస్లిం సోదరులందరూ ఏకమై సంతోషంగా ప్రార్ధనలు జరపాలని తెలియజేశారు. ఈ పవిత్ర దినం రోజు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో ప్రార్ధన అయిన వెంటనే ఒకరికి ఒకరు సంతోషం వ్యక్తపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత గురువులతో పాటు ముస్లిం సోదరులందరూ ప్రార్ధనలో పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ఉన్న మసీదులలో ఆయా మత గురువులతో ప్రత్యేక ప్రార్ధనలు అనంతరం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

## జూద కేంద్రంపై దాడి



శ్రీకాళహస్తి రూరల్, మార్చి 21 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం, ఉడమలపాడు గ్రామ శివార్లులో శనివారం జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్తు చేసినట్లు రూరల్ సిఐ ఇబ్రహీం తెలిపారు. జూదం సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేయడంతో సుమారు రు.8,500, నాలుగు సెల్ ఫోన్లు, రెండు బైకులను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఇకపై ఏవరైనా కోడిపందేలు, జూదం లాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడిన యేడల కఠిన చర్యలు తప్పవని సిఐ అన్నారు. ఈ దాడిలో సిఐ ఇబ్రహీంతో పాటుగా ఎస్ఐ సి.వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

### పిల్లల భవిష్యత్తుపై బేరసారాలు...

## అడ్మిషన్ మాఫియా దందా!

తిరుపతి విద్య, మార్చి 21 ప్రభాతవార్త: తిరుపతిలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో అడ్మిషన్ల పేరుతో భారీ వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అడ్మిషన్ సీజన్ ప్రారంభం కాగానే డొనేషన్ పేరుతో లక్షల రూపాయలు డిమాండ్ చేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారిక ఫీజులతో పాటు రసీదు లేని నగదు లావాదేవీలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. చిన్న తరగతుల నుంచే సీటుకు ఫిక్స్ రేట్లు నిర్ణయించి బేరసారాలు చేస్తున్నారని సమాచారం. హైటెక్ సదుపాయాల పేరుతో ఆకర్షించి వాస్తవానికి నాణ్యతలేని విద్య అందిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. డబ్బు ఉన్నవారికే సీట్లు దక్కుతున్నాయనే భావనతో మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. నిబంధనలు అమలు కాకపోవడం, పర్యవేక్షణ లోపించడం ఈ దందాకు కారణమని నిపుణులు చెబుతున్నారు. ఇదంతా జరుగుతున్నా అధికారుల మోనం ఈ అడ్మిషన్ మాఫియాకు అండగా మారిందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**అడ్మిషన్ మాఫియా బీభత్సం.. తిరుపతిలో విద్య వ్యాపారం బహిర్గతం!**

విద్య అనే పవిత్ర రంగం తిరుపతిలో బహిరంగ వ్యాపారంగా మారిపోయిందనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. అడ్మిషన్ సీజన్ ప్రారంభం కాగానే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో భారీగా వసూళ్లు జరుగుతున్నాయనే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నర్సరీ స్థాయి నుంచే లక్షల్లో డొనేషన్లు డిమాండ్ చేస్తూ తల్లిదండ్రులను ఒత్తిడికి గురిచేస్తున్నారని సమాచారం. అధికారిక ఫీజులు ఒకటైతే, లోపల జరుగుతున్న డీల్ మరో లా ఉందని పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రసీదులు లేకుండా నగదు రూపంలో డబ్బులు తీసు కోవడం సాధారణంగా మారి పోయి oది. సీటు కోసం డబ్బు తప్పనిసరి అనే పరిస్థితి నెలకొనడంతో మధ్యతరగతి కుటుంబాలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయి. విద్యార్థుల భవిష్యత్తు పేరుతో జరుగుతున్న ఈ దోపిడీపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.




**అధికారుల మోనం.. దందాకు అండగా మారిందా?**

ఈ వ్యవహారంపై అధికారుల స్పందన లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఫిర్యాదులు వచ్చినా కఠిన చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి. అప్పుడప్పుడు తనిఖీలు చేసినా అవి ఫలితాలివ్వడం లేదని తెలుస్తోంది. కఠిన చర్యలు లేకపోవడంతో స్కూల్స్ మరింత ధైర్యంగా అక్రమాలకు పాల్పడుతున్నాయి. ఫీజుల నియంత్రణకు స్పష్టమైన విధానం అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే ఈ దందా మరింత పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

## భక్తులతో పోటెత్తిన కాణిపాకం ఆలయం

### -దర్శనానికి నాలుగు గంటల సమయం



కాణిపాకం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి ఆలయం శనివారం భక్తుల రద్దీతో పోటెత్తింది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు నాలుగు రోజులు వరుస సెలవులు కావడంతో ఆలయ దర్శనార్ధం వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం స్వామివారి దర్శనార్థం భారీగా తరలి రావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో స్వామి దర్శనం కోసం ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్ధితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు కూడా క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు నాలుగు గంటల సమయం వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

## ఘనంగా రమజాన్ పర్వదినం



కుప్పం, మార్చి 21 ప్రభాతవార్త: ముస్లింలు రమజాన్ పండగను కుప్పం మున్సిపాలిటీ, కుప్పం గ్రామీణ ప్రాంతాల్లో ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల ఉపవాస దీక్షలు ముగియడంతో పాటు నెలవంక శుక్రవారం కన్పించడంతో శనివారం రమజాన్ పండగను నిర్వహించారు. ఉదయం 9గంటల నుంచే కుప్పం పట్టణంలో ఈద్ ప్రార్ధనలు మొదలయ్యాయి. లక్ష్మీపురం, కొత్తపేట, మోడల్ కాలనీ ఈద్గాల్లో ఈద్ నమాజులను ఆచరించారు. ఈసందర్భంగా మత గురువులు మాట్లాడుతూ రమజాన్ పండగ దాన ధర్మాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. రమజాన్ మాసం రీతిలోనే ముస్లింలు రోజుకు ఐదుపూటల నమాజులు చదవడం, సన్మార్గంలో పయనించడం అలవర్చుకోవాలన్నారు. కుప్పం మండలంలోని కంగుంది, మల్లానూరు, మిట్టపల్లి, నూలుకుంట, గణేష్‌పురం, మహ్మద్‌పురం, వానగుట్టపల్లి, వసనాడు తదితర గ్రామాల్లో ఈద్ నమాజులను ఆచరించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**శాంతిపురం** : మండలంలో ముస్లిం సోదరులు రమజాన్ పండగను ఘనంగా జరుపుకున్నారు. రాళ్లబూదుగూరు, శాంతిపురం, ఎంకెపురం, సోగడబళ్ల, కోనేరుకుప్పం తదితర గ్రామాల్లో ముస్లింలు ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘనంగా వీడ్కోలు



రేణిగుంట, మార్చి 21 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రేణిగుంట విమానాశ్రయంలో శనివారం మధ్యాహ్నం ఘనంగా వీడ్కోలు లభించింది. రెండు రోజులు తిరుమల తిరుపతి కార్యక్రమాలు ముగించుకుని ప్రత్యేక విమానంలో తిరుగు ప్రయాణమైన ఆయనకు విమానాశ్రయం నందు ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న, రెవెన్యూ, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవహారాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, డిఐజీ షిమోజి బాయ్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, మున్సిపల్ కమిషనర్ మోర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ , సూళ్లూరుపేట ఎమ్మెల్యే నిలవల విజయశ్రీ, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాశ్‌రెడ్డి, రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి,

### సాంకేతికత సాయంతో...

## తక్కువ సమయంలో ఎక్కువ మందికి దర్శనాలు

### -టిటిడి అధికారులకు సిఎం నిర్దేశం



తిరుమల,మార్చి 21 ప్రభాతవార ప్రతినిధి: దివ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడుతూ భక్తుల మనోభావాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సేవలందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం తిరుమలలో టిటిడి ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. భక్తుల విశ్వాసాన్ని చూరగొనేలా, సాంకేతికతను జోడించి అత్యున్నత ప్రమాణాలతో కూడిన సేవలందించాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. లడ్డూ ప్రసాదం నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక టీటీడీ ద్వారా పేదలకు అందిస్తున్న సేవలకు చెందిన వివిధ కార్యక్రమాలపై సీఎం ప్రత్యేకంగా సమీక్షించారు. తిరుమల కొండపై శ్రీవారి సేవకుల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. తాను స్వయంగా భక్తులను కలిసినప్పుడు వారు ప్రసాదం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారని, ఆ నమ్మకాన్ని నిరంతరం కాపాడాలని అధికారులను ఆదేశించారు. ఇక క్యూలైన్లలో సామాన్య భక్తులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఏఐ టెక్నాలజీ వినియోగించాలని సూచించారు. ఇప్పటివరకు 17.12 లక్షల మంది సేవకులు తమ సేవలను అందించారని, సాధారణ రోజుల్లో 3000 మంది, రద్దీ రోజుల్లో 4000 మంది వరకు సేవకులు భక్తులకు సేవలందిస్తున్నారని అధికారులు చెప్పారు. ధర్మ ప్రచారంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 750 కోట్లతో 5వేల నూతన ఆలయాల నిర్మాణం చేపడుతున్న ప్రణాళికలపై సీఎం చంద్రబాబు జరిపిన సమీక్షలో అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈ సమీక్షలో మంత్రి అనగాని సత్యప్రసాద్, పలువురు ప్రజా ప్రతినిధులు, టిటిడి ఉన్నతాధికారులు, ఈఓ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి , తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు తదితరులు ఉన్నారు.

## గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసుకోవాలి!

గాలికి నారా హితవు

శ్రీకాళహస్తి,మార్చి 21 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాదులు వారి సమస్యలను మన సమస్యలుగా పరిగణించుకోవాలి గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసుకోవాలని మదనపల్లి తెలుగుదేశం పరిశీలకుడు,తొట్టంబేడు మండలంలో కీలకమైన రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతి నాయుడుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. పార్టీకి సంబంధించి ఎప్పటి కప్పుడు గాలి చలపతి నాయుడు ముఖ్యమంత్రికి సమాచారం అందిస్తున్నారు. రెండురోజుల పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తిరుగుపయనంలో శనివారం గాలి చలపతినాయుడు కలసి దుశ్శాలువతో సత్కరించారు.నేడు ప్రతిపక్షం పని గట్టుకొని పార్టీని అభాసుపాల్జేయటానికి ప్రయత్నిస్తుంది. వారి ప్రయత్నాలను ఎక్కడికక్కడ ఎదుర్కొవాలన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి అధికారులతో చర్చించి పరిష్కరించాలన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకితిరుగులేని విధంగా ఉంది. తొట్టంబేడు మండలంలో పార్టీని తిరుగులేని విధంగా కాపాడుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీడీ కాలనీలో రంజాన్ తోఫా పంపిణి

తొట్టంబేడు మార్చి 21 ప్రభాతవార్త



పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. శనివారం తొట్టంబేడు మండలం, బీడీ కాలనీ నివాసితులకు భరత్ యువసేన సభ్యుల ద్వారా పండుగ కానుకగా చికెన్, కోడిగుడ్లను పంపిణీ చేశారు. కలవగుంట భరత్ రెడ్డి ప్రతి ఏటా రంజాన్ పండుగ సందర్భంగా బీడీ కాలనీలోని ముస్లిం సోదరులకు అండగా నిలవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా పండుగ పూట ప్రతి పేదవాడి ఇంట్లో సంతోషం సంకల్పంతో ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి ముస్లిం సోదరులకు ఫోన్ ద్వారా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర మాసంలో చేసే ఇటువంటి సేవా కార్యక్రమాలు ఆత్మీయతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. తమ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ఏటా పండుగ కానుకలు అందజేస్తున్న భరత్ రెడ్డికి బీడీ కాలనీ ముస్లింలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**పాపానాయుడుపేటలో...**

పవిత్ర రంజాన్ పండుగను ఏర్పేడు మండలం పాపానాయుడు పేటలో జామియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఈద్గా వద్ద ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మోలా న ముస్తఫా మాట్లాడుతూ రంజాన్ నెలలో అల్లా కోసం 30 రోజులు ఉపవాసాలు ఉన్న వారికి ఆ అల్లా ప్రతి ఒక్కరిని కరుణతో చూస్తాడని అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లుతారన్నారు . . తదుపరి ప్రతి ఒక్కరూ ఒకరిని ఒకరు ఆ లింగం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ముత్తపల్లి లాలాసాహెబ్, కార్యదర్శిభాషా సాహెబ్,ఆషీం ,సర్దార్,కరీముల్లా, మోల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో జోరుగా ఉద్యమి సభ్యత్వాలు

శ్రీకాళహస్తి,మార్చి 21 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జోరుగా జనసేన ఉద్యమి క్రియాశీలక సభ్యత్వాలను కార్యకర్తలు నమోదు చేస్తు న్నారు. గత కన్నా రెండింతలు సభ్యత్వాలు నమోదు చేసినట్లు జనసేన పార్టీ అభినం దించింది.ఈ ఏడాది ఉమ్మడి చిత్తూరుజిల్లా కార్యదర్శి, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ సారధ్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలను చేపట్టారు. పార్టీ అధిష్టానం ఆదేశించిన మేరకు సభ్యత్వ నమోదు ను కొట్టెసాయి ప్రసాద్ పర్యవేక్షణలో జరిగింది. ఆయన స్వతహాగా చొరవ చూపి నియోజకవర్గంలోని రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి రూరల్,అర్బన్‌లలో విస్తృతంగా పర్యటించి 'సభ్యత్వ నమోదు'కు కార్యకర్తలను సమాయత్తం చేసారు.ఈ సందర్భంగా ఆయన సభ్యత్వం వల్ల కార్యకర్తలకు వచ్చే వెసులుబాట్లును వివరిస్తూ ప్రోత్సహించారు.దాంతో సభ్యత్వాల్లో జోరందుకుంది. గత ఏడాది7388 సభ్యత్వాలు ఉండగా ఈ ఏడాది ఇప్పటికే పదివేలు దాటిందని 15 వేలు చేయాలన్నది లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు కొట్టె సాయి తెలిపారు.నియోజకవర్గంలోని సాధక్‌లు పట్టుదలగా పార్టీని బలోపేతం చేసుకోవటానికి కృషి చేస్తున్నట్లు వివరించారు.నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేసుకుంటూ కూటమికి మద్దతుగా ఉంటున్నట్లు వివరించారు.

## పరశురామేశ్వరాలయంలో పనులను పరిశీలించిన పురావస్తుశాఖ



ఏర్పేడు,మార్చి 21 ప్రభాతవార్త

ఏర్పేడు మండలంలోని గుడిమల్లంలో వెలసిన అనందవల్లి సమేత పరశురామేశ్వరాలయంలో వచ్చేనెల 19 నుంచి ప్రారంభమయ్యే మహాకుంబాభిషేకం సందర్భంగా యుద్ధ ప్రాతిపదికపై మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో పలు పనులను భక్తుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు.శనివారం ఎఎస్ఐ శాఖకు చెందిన ఢిల్లి ప్రతినిధి అజ్మీర్‌బీమా ఇక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కె.రామచంద్రారెడ్డి, ఆలయ చైర్మెన్ బత్తల గిరి నాయుడులు ఇక్కడ జరుగుతున్న పనులను వివరించారు. పనుల్లోనాణ్యత ఉండాలని అధికారి సూచించారు. కుంబాభిషేకం లోపల పనులు పూర్తి అవుతాయా? అని ప్రత్యేకాధికారి ప్రశ్నించారు. తప్పక పూర్తి చేస్తామని అధికారి పాలకులు భరోసా ఇచ్చారు. ప్రత్యేకాధికారి ఆలయం వద్ద వేదపండితులతో ఘనస్వాగతం పలికారు. బాలాలయంలో ప్రతిష్టించిన స్వామి వారిని ఆయన దర్శించుకున్నారు. వారికి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

## రేపు ఘనంగా లిటిల్ ఏంజెల్స్ వార్షికోత్సవం

తిరుపతి విద్య మార్చి 21 ప్రభాతవార్త

తిరుపతిలోని లిటిల్ ఏంజెల్స్ హై స్కూల్‌లో 45వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు పాఠశాల యాజమాన్యం ప్రకటించింది. "కళా విరించి 2025-2026" పేరుతో ఈ వార్షికోత్సవ కార్యక్రమాన్ని మార్చి 23వ తేదీ సోమవారం ఉదయం 9.30 గంటలకు మహతి ఆడిటోరియంలో నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఫారెస్ట్ కన్జర్వేటర్ సి. సెల్వం, ఐటీసీఎల్ డివిజనల్ రిటైల్ సేల్స్ హెడ్ జయంత్ కుమార్ ఉల్లకంత, శ్రీ వెంకటేశ్వర జూలాజికల్ పార్క్ అసిస్టెంట్ క్యూరేటర్ ఎం. జగదీశ్ చంద్ర ప్రసాద్ పాల్గొననున్నారు.అధ్యక్షులుగా డా. కె. రాజగోపాల్ రెడ్డి వ్యవహరించనుండగా, అతిథులుగా సి. అరవింద్ రెడ్డి, డా. కె.ఆర్. శ్వేతా రెడ్డి, ఎం. శేఖర్ రెడ్డి హాజరుకానున్నారు.పాఠశాల మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆహ్వానించారు.

## ముస్లింపాలెం గ్రామపంచాయతీకి రంజాన్ తోఫా



– ముస్లింపాలెం ప్రగతి పథంలో మరో ముందడుగు

వరదయ్యపాలెం, మార్చి 21, ప్రభాతవార్త

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని, గ్రామ అభివృద్ధి పై తనకున్న అపారమైన మక్కువతో, సొంత నిధులతో ఐదు సెంట్లు భూమిని కొనుగోలు చేసి గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం విరాళంగా (రంజాన్ కానుక)గా సర్పంచ్ అలీ అందజేసారు. రంజాన్ సందర్భంగా ముస్లిం పాలెం సర్పంచ్ అలీకి గ్రామస్తులు హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యకు పునాది వేసిన గురువులకు గౌరవ వందనం

తిరుపతి విద్య, మార్చి 21 ప్రభాతవార్త



సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయుల సేవలకు గౌరవ సూచకంగా సీఎమ్మార్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో "ఉపాధ్యాయ సన్మానం-2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం తిరుపతిలోని ఓ ప్రయివేటు హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను సత్కరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులుగా, భవిష్యత్ తరాలకు దిశానిర్దేశం చేసే నాయకులుగా నిలుస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, విలువల పెంపొందింపులో ఉపాధ్యాయుల పాత్ర అపారమని కొనియాడారు.వివిధ విద్యాసంస్థల నుంచి హాజరైన విద్యావేత్తలు ఉపాధ్యాయుల అంకితభావాన్ని ప్రశంసిస్తూ, వారి సేవలను గుర్తించడం సమాజ బాధ్యత అని తెలిపారు.సీఎమ్మార్ యూనివర్సిటీ యాజమాన్యం మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అనన్యసామాన్యమని, వారిని గౌరవించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రీజినల్ హెడ్ దుర్గా రమేష్, భార్గవ్, జార్జ్ మయోర్, కళ్యాణ్ చక్రవర్తి, కిషోర్, నిర్మల్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల అభివృద్ధికి తెలుగుదేశం కట్టుబడి ఉంది

శ్రీకాళహస్తి,మార్చి 21 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలోని మైనారిటిల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఆది నుంచి కట్టుబడి ఉందని శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయి అధ్యక్షుడు జి.విజయకుమార్ నాయుడు అన్నారు. శనివారం ఈదుల్ ఫితర్ ప్రార్థనల సందర్భంగా శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రతినిధిగా విజయకుమార్‌నాయుడు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నేటి శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హాయాం నుంచి శ్రీకాళహస్తిలోని మైనారిటి ముస్లింలను ఆదుకోవటమే కాకుండా పండగల సందర్భంగా ప్రార్థనలు చేసుకోవటానికి రెండు ఈద్‌గాహ్‌లకు కావాల్సినంత స్థలాన్ని కేటాయించారన్నారు. కూటమి ప్రభుత్వంలో గెలిచిన ఆయన తనయుడు సుధీర్‌రెడ్డి మొదటి ప్రాధాన్యతగా ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో మట్టిమీద నమాజు చేసే బాధను తొలగించుటకు ఫ్లోరింగ్ చేయించారన్నారు. అంతేకాక ఈద్‌గాహ్ గోడకు కూడా భరోసా ఇచ్చారన్నారు. ఇక్కడ షాదీమహల్ పాడుబడినట్లుండగా గమనించి మరమ్మత్తులతో పాటు ఆధునీకరించారు.అంతేకాక ఈద్‌గాహ్‌లో నమాజు చేయటానికి వజూ కోసం ప్రత్యేంగా నిటి సదుపాయం కల్పించారన్నారు.ఈ సందర్భంగా మసీదు ముతవల్లి అక్రం సాహెబ్ ఫ్లోరింగ్ పూర్తి చేయాలని అలాగే ఈద్‌గాహ్‌కు సంబంధించి ప్రహారీ గోడ నిర్మాణం పెండింగ్‌లో ఉందని విజయకుమార్ దృష్టికి తెచ్చారు. అన్ని చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా విజయకుమార్‌నాయుడును ముతవల్లి అక్రం సాహెబ్ దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ముతవల్లితో పాటు ఖాజీ మున్నాభాయ్ మసీదు పెద్దలు పాల్గొన్నారు. మైనారిటి నాయకులు షాకీర్ అలి,ఖలీల్, జీలాని,

## కూలి చేయించుకున్నారు: సొమ్ములు చెల్లించలేదు!

పోలీసుస్టేషన్లో ఫిర్యాదు

ఏర్పేడు,మార్చి 21 ప్రభాతవార్త



ఏర్పేడు మండలంలో ఓ కాంట్రాక్టర్ సెంట్రింగ్ కార్మికుల వద్ద పనులు చేయించుకొని సొమ్ములు చెల్లించక వేధిస్తున్నారని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణ వివరించారు.ఈ మేరకు ఏర్పేడు మండల పోలీసులకు పిర్యాదు చేసారు.వివరాలు ఇలా ఉన్నాయి.కాంటాక్టు పనులు చేయించుకున్న కాంట్రాక్టర్లు వెంకయ్య,అంకయ్యలు సెంట్రింగ్ మేస్త్రీల వద్ద పనులు చేయించుకొనివారికి చెల్లించాల్సిన బాధ్యత ఉంటే అమలు చేయక నిర్లక్ష్య ధోరణి కూలీలను భయపెడుతున్న కాంట్రాక్టర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసారు.ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రదాన కార్యదర్శి కె.రాధాకృష్ణ మాట్లాడుతూ ఏర్పేడు మండలం పొలం దగ్గరలో కేంద్ర ప్రభుత్వం సారధ్యంలో నిర్మాణాలు చేపట్టారన్నారు.ఈ నిర్మాణాలకు సెంట్రింగ్ పనులను చేయించుకున్నారన్నారు. కర్నూలుకు చెందిన రామలింగయ్య,గోపాల్ అనే సెంట్రింగ్ మేస్త్రీలను పిలిపించుకొని పనులు పూర్తి చేసుకున్నారని అయితే వారికి చెల్లించాల్సిన సొమ్ములు చెల్లించక పోగా వారిపై దౌర్జన్యాలు చేస్తున్నారని వివరించారు. కార్మికుల వద్ద రూ.15లక్షలకు సంబంధించిన పనులు చేయించుకొని కేవలం రూ.9లక్షలు చెల్లించారని మిగిలిన ఆరు లక్షలు చెల్లించకుండా మీరు బయట వారు మిమ్మల్ని ఏమైనా చేస్తాం అంటూ బెదిరిస్తున్నారని పోలీసులకు పిర్యాదు చేసారు.ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అయ్యాభవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కత్తిరవి,ఏర్పేడు మండల కార్యదర్శి మల్లికార్జున ఆటో వర్కర్స్ జిల్లా అధ్యక్షులు ఏపి బాల రమేష్ సెంట్రింగ్ మేస్త్రీలు పాల్గొన్నారు.

## కాలేయాన్ని కాపాడుకోవాలంటే ముందస్తు పరీక్షలు అనివార్యం

– సంకల్ప హాస్పిటల్ డాక్టర్ అనంతనాగ్

తిరుపతి హెల్త్, మార్చి 21, ప్రభాతవార్త



నేడు మారుతున్న కాలానుగుణంగా చాలావరకు మద్యం కారణంగా, ఆహార అలవాట్లు కారణంగా కాలేయానికి వచ్చే జబ్బును ముందస్తుగా గుర్తించలేకపోతున్నారని, కాలేయాన్ని కాపాడుకోవాలంటే ముందస్తు పరీక్షలు అనివార్యంగా చేసుకోవాలని హైదరాబాద్‌కు చెందిన స్టార్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ హెచ్ పిబి అండ్ లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జరీ డాక్టర్ ఎం.రాజ్ గోపాల్ ఆచార్య తెలిపారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో తిరుపతి నగర పరిధిలోని సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అనంతనాగ్ తో కలిసి ఆయన మాట్లాడారు. మన భారతదేశంలో ఏడాదికి రెండు మిలియన్ల ప్రజలు లివర్ సంబంధిత వ్యాధులతో చివరి అంకంలో హాస్పిటల్‌ను ఆశ్రయించడం జరుగుతొందన్నారు. లివర్ సంబంధిత వ్యాధికి సంబంధించి ముందస్తుగా కొన్ని శరీర పనితీరు మార్పుల్లో గమనించవచ్చని, 45 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు కూడా ముందస్తుగా హెల్త్ చెకప్ చేసుకుంటే లివర్ సంబంధిత వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశాలు ఉంటాయన్నారు. లివర్ సిరోసిస్ కు కారణం ఎక్కువగా మధ్యాన్ని తీసుకోవడం, ఒబిసిటీ ఇటువంటివి కారణంగా ఉంటాయన్నారు. డాక్టర్ అనంతనాగ్ మాట్లాడుతూ లివర్ సంబంధిత శస్త్ర చికిత్సలకు తిరుపతి ప్రజలకు డాక్టర్ రాజ్ గోపాల్ ఆచార్య ప్రతినెల మూడవ శనివారం సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఓపిడీలో అందుబాటులో ఉంటారన్నారు. 18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల మధ్యలో ఉండేవారు వారి కుటుంబ సభ్యులకు స్వచ్ఛందంగా లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్‌కు సహకరించవచ్చని, ఇచ్చినవారికి, ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించుకున్న వారికి స్టార్ హెల్త్ హాస్పిటల్ ద్వారా 96 శాతం సక్సెస్ రేటు ఉందన్నారు.

## విద్యార్థులకు అరుదైన అవకాశంగా నాణేల ప్రదర్శన

తిరుపతి హెల్త్, మార్చి 21, ప్రభాతవార్త



విద్యార్థులు చరిత్రను ప్రత్యక్షంగా అనుభవించేందుకు నాణేల ప్రదర్శనలు ఎంతో ఉపయుక్తమని సౌత్ ఇండియన్ నుమిస్మాటిక్ సొసైటీ లైఫ్ మెంబర్ డాక్టర్ శకుంతల తెలిపారు. శనివారం స్థానిక తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 24, 25 తేదీల్లో ఎస్వి ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించనున్న జాతీయస్థాయి నాణేల ప్రదర్శనలో దేశవ్యాప్తంగా సేకరించిన అరుదైన నాణేలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ నాణేలు ద్వారా విద్యార్థులు ఆనాటి పరిపాలన, ఆర్థిక పరిస్థితులు, సంస్కృతి, సంప్రదాయాలపై స్పష్టమైన అవగాహన పొందగలరని పేర్కొన్నారు.నాణేలు సేకరణను అభిరుచిగా మార్చుకున్న అనేక మంది సేకరణకారులు వందలాది అరుదైన నాణేలను ప్రదర్శనకు తీసుకురానున్నారని తెలిపారు.ఈ ప్రదర్శన విద్యార్థులకు మాత్రమే కాకుండా పరిశోధకులు, చరిత్రాభిమానులకు కూడా ఎంతో ఉపయోగకరమని చెప్పారు. టీటీడీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో శరత్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సందర్శించి విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు.జయరామయ్య, కిషన్, భీమన్న, ఎం. ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణవేంకన్న ఆలయంలో ఘనంగా కల్యాణోత్సవ వేడుక

నారాయణవనం, మార్చి 21 ప్రభాతవార్త :



నారాయణవనంలోని కల్యాణవెంకటేశ్వరుని ఆలయంలో శనివారం ఘనంగా కల్యాణోత్సవం నిర్వహించారు. సుమారు 20మంది దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి, శుద్ధి, పుణ్యవచనం, గంట, అర్చన, బలి, తోమాలసేవ, నిత్యకైంకర్య పూజ కార్యక్రమాల అనంతరం పాలు, పెరుగు, నెయ్యి వంటి సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం స్వామి, అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అదిరోహించి ఊరేగించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామి, అమ్మవారిని ఊరేగించారు. సాయంత్రం 6గంటల నుంచి గంటపాటు ఊంజల్‌సేవ నిర్వహించారు. వినిపించారు.

## ప్రభుత్వ పాఠశాలలో స్మార్ట్ కిచెన్ ఏర్పాటుకు ఆదేశాలు

పాకాల, మర్చి 21, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో అవసరాల మేరకు స్మార్ట్ కిచన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు. శనివారం ఆయన యమ్.ఆర్.సి.లో సి.ఆర్.పి.లు,ఆఫీస్ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 2 లేదా 3 స్మార్ట్ కిచన్స్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. దీని కోసం ఎంపిక చేసే పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉండే వంటగది, ప్లే గ్రౌండ్, నీటి సౌకర్యం కొరకు బోర్ ఉండాలని పేర్కొన్నారు. అలా ఎంపిక చేసిన స్మార్ట్ కిచన్స్ నుండి 10 కిలో మీటర్ల దూరం ఉండే అన్ని పాఠశాల లకు ఇక్కడ నుండే విద్యార్థులకు భోజనం అందించబడతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి. లుశ్రీనివాసులు,ప్రకాష్ రెడ్డి,మునికృష్ణ,జ్యోతి,శివకుమారి,కార్యాలయసిబ్బందిభార్గవి,పవిత్ర పాల్గొన్నారు.

## బి.సి.లకు న్యాయం జరగకపోతే....డిల్లీ దాక పోరాటం

–బిసిల హక్కులు, రిజర్వేషన్ కోసం పోరాటం తీవ్రం చేస్తాం – జయచంద్ర గౌడ్

తిరుపతిరూరల్, మార్చి21 ప్రభాతవార్త:



బిసి హక్కుల సాధన లక్ష్యంగా బిసి ఐక సంఘర్షణ సమితి రాష్ట్ర, జిల్లా కమిటీలను తిరుపతిలో జరిగిన సమావేశంలో ఏర్పాటు చేశారు. సమితి వ్యవస్థాపకులు బిజిఆర్ నారుగొని ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డు జయచంద్ర గౌడ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జయచంద్ర గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిసిలను నిర్లక్ష్యం చేయడం తగదని, జనాభలో 55శాతం ఉన్న బి.సి.లకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రానికి.ఈదేశానికి మేమేం పాపం చేశాం? ఎందుకు మమ్మల్ని పక్కన పెడుతున్నారు? అని ప్రశ్నించారు. బిసి రిజర్వేషన్స్ ముఖ్యంగా మహిళా రిజర్వేషన్స్ వెంటే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జనాభ లెక్కల్లో బిసిలను స్పష్టంగా చేర్చాలని, సామాజిక-రాజకీయ రంగాల్లో తగిన గుర్తింపు ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తూ బిసి ఐక సంఘర్షణ సమితిని బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. చలో డిల్లీ నినాదంతో వచ్చే నెలలో డిల్లీకి భారీగా వెళ్లి బిసిలను జనాభా లెక్కల్లో చేర్చాలని కేంద్రాన్ని కోరనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యధర్శి ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## భక్తుల నమ్మకాన్ని కాపాడాలి నాణ్యమైన ప్రసాదాన్ని అందించాలి

### -రూ.25 కోట్లతో అత్యాధునిక ల్యాబ్ ప్రారంభించిన సిఎం





తిరుమల, మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి: భక్తుల నమ్మకానికి చిన్నపాటి విఘాతం కూడా కలిగించ కూడదని.. వారి నమ్మకాన్ని కాపాడేలా నిరంతరం కృషి చేస్తూనే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిటిడి అధికారులను ఆదేశించారు. భక్తులకు నాణ్యమైన ప్రసాదాన్ని, తాగునీటిని అందించేందుకు టెక్నాలజీని వినియోగిస్తూ చిత్తశుద్ధితో పని చేయాలని సీఎం సూచించారు. తిరుమలకు వచ్చే కోట్లాది మంది భక్తుల నమ్మకం, విశ్వాసాలను మరింత పెంచేలా... ఆరోగ్య భద్రతే ధ్యేయంగాటిటిడి మరో చారిత్రాత్మక అడుగు వేసిందని సిఎం తెలిపారు. రాష్ట్ర ఫుడ్ ల్యాబొరేటరీ, టిటిడి సహకారంతో 25 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక వాటర్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్‌ను సీఎం చంద్రబాబు శనివారం ప్రారంభించారు. దేశంలోనే ఒక ఆలయం కోసం ఏర్పాటు చేసిన మొట్టమొదటి అత్యున్నత ప్రమాణాలు కలిగిన ల్యాబ్ ఇదే కావడం విశేషమని అభిప్రాయపడ్డారు. ల్యాబ్ ప్రారంభోత్సవం అనంతరం ముఖ్యమంత్రి ల్యాబ్ లోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ల్యాబ్ పనితీరు, సామర్థం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రసాదాల తయారీలో వాడే ముడి పదార్థాల నాణ్యతను ఏ స్థాయిలో విశ్లేషించవచ్చని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఇవి ఆహార పదార్థాల రుచి, వాసనను డిజిటల్ పద్ధతిలో ఖచ్చితంగా విశ్లేషించగలవని అధికారులు సీఎంకు వివరించారు. బ్యాక్టీరియా గుర్తింపు కోసం ప్రత్యేకంగా క్లీన్ రూమ్, ఎయిర్ హ్యాండ్లింగ్ సిస్టమ్ వంటి భద్రతా ప్రమాణాలను చూసి ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్, టిటిడి ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈఓ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి, పలువురు బోర్డు సభ్యులు, జెఇఒలు వీరబ్రహ్మం, డాక్టర్ శరత్, సివిఎస్ఒ మురళీకృష్ణ, హెల్త్ డిప్యూటీ ఇఒసోమన్నారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

## గజ దాడులతో రైతులు గగ్గోలు

### చేతులెత్తేసిన అధికారులు ..దిక్కుతోచని స్థితిలో రైతులు



చిన్నగొట్టిగల్లు, మార్చి 21 ప్రభాతవార్త: చిన్నగొట్టిగల్లు మండలం పరిసర ప్రాంతాల్లో రైతుల పరిస్థితి రోజురోజుకు దయనీయంగా మారుతోంది. ఏనుగుల దాడులు విపరీతంగా పెరగడంతో పంట పొలాలు నాశనం అవుతుండగా, ప్రభుత్వం–అటవీ శాఖ నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటలు కోల్పోయిన రైతులు ఆర్థికంగా కుంగిపోతూ, భయాందోళనలో రోజులు గడుపుతున్నారు. వారంలో రెండు మూడు సార్లు గుంపులుగా దూసుకొస్తున్న ఏనుగులు వరి, మక్క, కొబ్బరి వంటి పంటలను పూర్తిగా ధ్వంసం చేస్తున్నాయి. రాత్రి వేళల్లో ఏనుగుల సంచారం మరింత పెరగడంతో గ్రామస్తులు బయటకు రావడానికి కూడా భయపడుతున్నారు. పంటలే కాకుండా ప్రాణాలకు కూడా ముప్పు పొంచి ఉండటంతో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఈ పరిస్థితిని అటవీ శాఖ అధికారులకు పలుమార్లు తెలియజేసినా ఎలాంటి చర్యలు కనిపించడం లేదు. ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలంటే నంబర్లు పనిచేయకపోవడం, ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోంది. "మా గోడును వినేవారు ఎవరూ లేరు.. ఏనుగులు వస్తున్నాయంటే కూడా పట్టించుకోవడం లేదు" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటవీ శాఖ నుంచి గస్తీ బృందాలు ఏర్పాటు చేయడం, ఏనుగులను అడవుల్లోకి తరలించడం, ముందస్తు హెచ్చరికలు జారీ చేయడం వంటి చర్యలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రభుత్వం కూడా ఈ సమస్యపై దృష్టి సారించకపోవడం ప్రజల్లో అసంతృప్తిని మరింత పెంచుతోంది. నష్టపోయిన పంటలకు సరైన పరిహారం కూడా అందక రైతులు అప్పుల బారిన పడుతున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఎప్పుడైనా ఏనుగులు దాడి చేస్తాయన్న భయంతో రైతులు పొలాలకు వెళ్లడానికే వెనుకాడుతున్నారు. కాగా గత రాత్రి ఎగవూరు గ్రామం బోగ్గల వారి పల్లికి చెందిన అమరేంద్ర వరి పైరు చంద్రశేఖర్ మామిడి తోట ధ్వంసం చేసాయి చిన్నగొట్టిగల్లు మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు భయభ్రాంతులతో గడుపుతూ, "ఇలా కొనసాగితే మేమెలా బతుకుతాం?" అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని తక్షణ చర్యలు తీసుకోవాలనే డిమాండ్ రోజురోజుకు బలపడుతోంది. లేదంటే రైతుల ఆగ్రహం మరింత ఉధృతమయ్యే అవకాశముంది.













శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్వామివారు గరుడవాహనంపై భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా వాహనం ముందు కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.
**ప్రభాతవార్త, తిరుపతి**

# మనిషిలో పరివర్తనకు...రంజాన్‌మాసం పవిత్రం





తొట్టంబేడు, మార్చి 21 ప్రభాతవార్త: రంజాన్ మాసం అంటే క్రమశిక్షణ, అల్లాహ్ భయం, ఏకోపాసనకు పెట్టింది పేరు అని అల్లాహ్ వరాలను మనం సాధించుకోవాలని స్వర్గస్తులు కావాలంటే ఈ రోజు అయినా మనస్పూర్తిగా మన తప్పిదాలను క్షమాపణ కోరుకుంటూ ప్రార్థించాలని ముప్తి నయిం సాహెబ్ పిలుపు నిచ్చారు. మనిషిలో పరివర్తనకు రంజాన్‌మాసం పెట్టింది పేరని, మనం మన కోరికలను చంపుకుంటామని, అబద్దం చెప్పమన్నారు. ఆకలిదప్పులను అల్లాహ్ మీద భక్తితో భయంతో అదుపు చేసుకుంటాము. అలాగే ఐదు పూటలా నమాజులు ఆచరిస్తామని అంటే అల్లాహ్ దివ్యఖుర్‌ఆన్‌లో సూచించిన మేరకు ఆచరిస్తుంటామని అదే రీతిలో మన జీవితాంతం అలవాటు చేసుకునే మాసం అన్నారు. నేడు మనం అల్లాహ్ దానికి వదలి పెట్టి మన సొంత సిద్దాంతాలతో జీవితాలను గడుపుతూ కష్టాలు, కన్నీళ్ళు దిగమింగుతున్నామన్నారు. రంజాన్ మాసంలో 30వ రాత్రి లాయితుల్‌జాయిజా అంటే రాత్రంతా జాగరణ చేసి వేకువ జామున అల్లాహ వద్ద శరణుగోరి తాము తెలియక చేసిన తప్పిదాలను క్షమించమని కోరుకునే రోజు

**భక్తి శ్రద్దలతో ఈదుల్ పితర్ నమాజు:**

ఈ సందర్భంగా ఈదుల్ ఫితర్ నమాజులను ఆచరించే విధానానికి సంబంధించి హాఫీజే ఖుర్‌ఆన్ రేహాన్ సాహెబ్ వివరించారు. ముప్తి నయిం సాహెబ్ నమాజులను ఆచరించారు. కన్నీరు మున్నీరుగా అల్లాహ్‌నుశరణు గోరారు. ఏర్పాట్లను మసీదు కమిటి ముతవల్లి అక్రం సాహెబ్, అంజద్ సాహెబ్, తాజుద్దీన్ తదితరులు పర్యటించారు. ప్రార్థనల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనారిటిముస్లిం సర్ ఖాజీ మున్నా(షరీఫ్) పర్యవేక్షించారు.

**రాజీవ్ నగర్‌లో...**

పట్టణంలోని రాజీవ్ నగర్‌లో శనివారం ఈదుల్ ఫితర్ ప్రార్థనలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఉదయం 6.30గంటలకు ఇక్కడ గురువు ప్రసంగాన్ని ప్రారంభించారు. అల్లాహ్ వరాలను పొందిన సందర్భంగా మనం ఆయనకు ధన్యవాదాలు తెలపాలన్నారు. గత ఏడాది ఉన్న వారిలో నేడు ఎందరో లేదు. మనం ఉన్నామంటే అది అల్లాహ్ వరం అన్నారు. ఇతరజీవరాసుల కన్నా మానవ జన్మ ఉత్తమమైనది. ఈ జన్మను పొందిన మనం మనల్ని సృష్టించి పాలిస్తూ అన్ని సదుపాయాలు అందిస్తున్న అల్లాహ్ కరుణను విస్మరించ రాదన్నారు. ఇక్కడ ఏర్పాట్లను నమాజులను మౌలాన ఉస్మాన్‌గని, మసీదు ముతవల్లి కరీముల్లా, మౌలానా మహబూబ్ సాహెబ్‌లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైకాపా రాష్ట్ర మైనారిటీ సంయుక్త కార్యదర్శి, మాజీ వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్ సిరాజ్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ప్రార్థనల్లో పాల్గొన్నారు.

## అభిమాన నేతలకు ఆత్మీయ సత్కారం

### రంజాన్ సందర్భంగా ఐక్యత సందేశం



తిరుపతిరూరల్, మార్చి 21 ప్రభాతవార్త: రంజాన్ పర్వదినం సందర్భంగా రాజకీయ, సామాజిక వర్గాల్లో ఐక్యత వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో చంద్రగిరి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరమల్ల వల్లి తన అభిమాన నాయకులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి, ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా కరమల్ల వల్లి మాట్లాడుతూ రంజాన్ పర్వదినం శాంతి సహనానికి ప్రతిక అని పేర్కొన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడంలో ఇటువంటి పండుగలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. మైనారిటీ వర్గాల అభ్యున్నతికి వైయస్సార్‌సిపి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, నాయకత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకం మరింత బలపడుతుందన్నారు. చంద్రగిరి వైసిపి సమన్వకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, వైసిపి విద్యార్థి నాయకుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు కరమల్ల వల్లికి శుభాకాంక్షలు తెలుపుతూ...అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరమల్ల వల్లి కుమారులు కరమల్ల మస్తాన్, కరమల్ల సాబ్దార్, దుర్గసముద్రం సర్పంచ్ మిట్టపల్లి ప్రసాద్‌రెడ్డి, చంద్రగిరి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ కార్మికుల దీక్షలకు మద్దతుగా... సీఐటీయూ నిరసన



కేవీబీ పురం, మార్చి 21 ప్రభాతవార్త: స్విమ్స్ కార్మికులు గత 23 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలకు మద్దతుగా కేవీబీ పురం మండలం రాజులకండ్రిగ రోడ్డుపై సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రాంతీయ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో పని చేస్తున్న కార్మికులకు శానిటేషన్ హోదాను తొలగించి వార్డు బాయ్ హోదాగా చేర్చాలని, కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. స్విమ్స్ ఆస్పత్రిలో పని చేస్తున్న కార్మికులు అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో కష్టపడి పని చేస్తున్నప్పటికీ వారికి సరైన గుర్తింపు, హోదా ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. తక్కువ జాతాలు చెల్లించడం వల్ల వారి జీవనోపాధి దెబ్బతింటోందని పేర్కొన్నారు. వార్డు బాయ్ హోదాగా చేరిస్తే వారికి కనీస వేతనాలు, ఇతర సదుపాయాలు లభిస్తాయని తెలిపారు. కార్మికులు చేస్తున్న నిరాహారదీక్షలు 23 రోజులు దాటినా ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో దురదృష్టకరమని విమర్శించారు. వెంటనే కార్మికుల డిమాండ్లను పరిష్కరించి, శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పి.లక్ష్మమ్మ, బుజ్జమ్మ, డి.కిష్టయ్య, వెంకటమ్మ, మారెమ్మ, సరోజమ్మ, మురుగేష్, నాగమణి, హారతి, దినకరన్ తదితరులు పాల్గొన్నారు.

## కేవీబీ పురంలో రంజాన్ వేడుకలు

కేవీబీ పురం, మార్చి 21 ప్రభాతవార్త: కేవీబీ పురం మండలంలో శనివారం వైభవంగా రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. శనివారం మండలంలోని రాగిగుంట, మద్రిగుంట, అంజూరు, ఆరె, దిగువ పుత్తూరు, ఓల్లూరుపాళెం తదితర మండల గ్రామాల్లోరంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు వైభవంగా వారి కుటుంబాల్లో ఆనందోత్సాహాలతో నిర్వహించుకున్నారు. పలువురు హిందువులు ముస్లిం సోదరులు కలసి ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగను విందు భోజనాలతో మసీదుల్లో ప్రార్ధనలు చేసుకుని ఆనంద ఉత్సాహాలతో పండుగను నిర్వహించుకున్నారు.

## పోషక ఆహారం వల్ల కలిగే... లాభ నష్టాలపై అవగాహన కార్యక్రమం

సత్యవేడు, మార్చి 21 ప్రభాతవార్త: సత్యవేడు మండల పరిధిలోని సత్యవేడు కేంద్రంగా బీసీ కాలనీ ప్రాంతంలో ఉన్న గిరిజన కాలనీలోని తల్లులకు పోషకాహార లోపం వల్ల ఏర్పడే అనర్థాలను గురించి కళాజాత ద్వారా విజయవాహిణి చారిటబుల్ ట్రస్టు కళాకారులు అవగాహన పరచారు. సత్యవేడు మండల కేంద్రంలోని బీసీ కాలనీ వద్ద ఉన్న గిరిజన కాలనీలో స్థానిక అంగన్‌వాడీ కార్యకర్త కుమారి ఆధ్వర్యంలో శనివారం కళాజాత నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర స్త్రీ శిశు సంరక్షణ మంత్రిత్వ శాఖ, టాటా ట్రస్టు, పోషణ అభయాన్‌ల నిధులతో విజయవాహిని చారిటబుల్ ట్రస్టు కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా గిరిజన మహిళలు, పన్నులకు పోషకాహార లోపం వల్ల కలిగే వ్యాధులు, వాటి ద్వారా పిల్లలకు ఏర్పడే అనర్థాలను గురించి, బాల్య వివాహాలు వాటివల్ల కలిగే అనర్థాల గురించి పాటల ద్వారా, నాటికల ద్వారా అవగాహన నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త కుమారి మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడం ద్వారా పలు వ్యాధులకు దూరంగా ఉండవచ్చునన్నారు. కార్యక్రమంలో టీం లీడరు జయరావు, హరినాథ్, సుజాత, రోజా రాణి, పలువురు గిరిజన మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## తిరుచ్చి వాహనంపై ... శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు



చంద్రగిరి, మార్చి 21 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారిని వేకువజామున నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకృతులై తిరుచ్చి వాహనాన్ని అధిష్టించి భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపినాద్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ డి.మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ఆనుంబట్టు ధనశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన



తిరుపతి, మార్చి 21 ప్రభాతవార్త: శనివారం స్థానిక భజన మండలి సభ్యులు ఘనంగా నగర సంకీర్తనను నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు ధరించి, నుదుటిపై గోవింద నామాలతో గోవిందరాజా స్వామి గుడి వద్దకు చేరుకున్నారు. నగర సంకీర్తన ద్వారా ప్రతి ఇంటిలోనూ భక్తి భావాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో మండలి సభ్యులు సేవాభావంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సంకీర్తన ముగిసిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేసి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ముగించారు. ఈ కార్యక్రమంలో ప్రవచనకర్త చంద్రమౌళి, నగర సంకీర్తన మండలి సభ్యులు గుండాల గోపీనాథ్, కోటి మునికృష్ణ, మునెప్ప గారి మునినాథరెడ్డి, నాగరాజు, వాసుదేవ రెడ్డి, మురళి, తొండమునాటి సుబ్రహ్మణ్యం, మధు, కన్నప్ప గారి కేశవులు, పొన్నాల జేజిరెడ్డి, పద్మావతి, ఉష, సిద్ధమ్మ, అరుణ, జయమ్మ, పార్వతి, మునేంద్ర, కల్పన విగ్రహాల కళ్యాణి సిద్ధమ్మ పాల్గొన్నారు.

## సిఐ ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమం



పాకాల, మార్చి 21 ప్రభాతవార్త : పాకాల మండలం, మద్దినాయని పల్లె పంచాయతీ పరిధిలోని కొత్త వడ్డేపల్లి గ్రామంలో శనివారం సిఐ చిన్న గోవిందు ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమై, గ్రామంలో జరుగుతున్న సమస్యలు, భద్రతా అంశాలపై చర్చించాను. ముఖ్యంగా దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇంటి భద్రతా చర్యలు గురించి వివరించారు. అలాగే సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు, సైబర్ క్రైమ్ పద్ధతులు మరియు వాటి నుంచి ఎలా జాగ్రత్తపడాలో అవగాహన కల్పించారు. మహిళల పట్ల జరిగే నేరాల నివారణ, మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లు, చట్టపరమైన రక్షణల గురించి కూడా వివరించడం జరిగింది. అదేవిధంగా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. గ్రామస్తులు పోలీస్ శాఖతో సహకరించి, ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ కలిసి పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

## శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు



శ్రీకాళహస్తి, మార్చి 21 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం శనీశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. దక్షిణ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా శ్రీకాళహస్తీశ్వరాలయలో శనీశ్వరస్వామికి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉన్నారు. ఈ ఆలయానికి భక్తుల భాగస్వామ్యంతో బంగారు తాపటం చేయించారు. ప్రతిశనివారం ఇక్కడ స్వామికి తైలాభిషేకం నిర్వహించటం జరుగుతుంది. ఈ నేపథ్యంలో శనివారం విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కాగా అలాగే శనివారం కావటంతో సమీపంలోని అభయ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేకాలంకారాలు జరిపారు. ఈ నేపథ్యంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు.

## మంత్రి సత్యకుమార్‌కు నేతల సన్మానం



తిరుపతి, మార్చి 21 ప్రభాత వార్త: తిరుపతికి విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌కి స్వా గతం పలికారు. శ్రీవారి చిత్రపటాన్ని బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు గుండాల గోపీనాథ్‌రెడ్డి బహుకరిం చారు. రాష్ట్ర వైద్య విధాన మండలి ఛైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోల ఆనంద్, రాష్ట్ర బీజేవైఎం ప్రధాన కార్యదర్శి నాగోతు హరికృష్ణ, లోక ప్రభాకర్ నాయుడు, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు ఉన్నారు.



శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం తమిళనాడుకు చెందిన శ్రీభాష్యకార కైంకర్యట్రస్టు వారిచే స్వామివారి గొడుగులు బహుకరణ.
**ప్రభాతవార్త, తిరుపతి**